నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 244 • పేజీలు : 8 • సోమవారం 27 మే 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

ఎపిలో రాజకీయ ఉత్కంఠ

◆ ఓట్ల లెక్కింపు పైన పార్టీల్లో పొలిటికల్ టెన్షన్ ◆ కీలక నిర్ణయాలు తీసుకున్న ఎన్నికల సంఘం ◆ కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాల్సిన టైమ్ వచ్చింది ◆ స్ట్రాంగ్ రూంల దగ్గర మూడంచెల భద్రత ఏర్పాటు.. ◆ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు

అమరావతి, మే 26 (ఆంధ్రపత్రిక) : ఏపీలో రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు పైన పార్టీల్లో టెన్షన్ మొదలైంది. పైకి గెలుపు పైన ధీమాగా కనిపిస్తున్నా..లోలోపల ఆందోళన కొనసాగుతోంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం పైన వైసీపీ నేతలు వరుసగా స్పందిస్తున్నారు. ఎన్నికల సంఘం వైఫల్యాల పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక..కౌంటింగ్ వేళ మిగతా 7లో

అమిత్ షా కీలక ప్రకటన

◆ కశ్మీర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
◆ ఎన్నికలు ముగియగానే కశ్మీర్‌కు రాష్ట్ర హోదా
◆ కశ్మీర్ వేర్పాటువాదులు ఈ ఎన్నికల్లో ఓటు వేశారు..
◆ ఈ ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ శాతం నమోదు
◆ మోదీ సర్కార్‌కు అతిపెద్ద విజయం సాధిస్తుంది..



న్యూఢిల్లీ,మే 26 : జమ్మూకాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విజయవంతంగా ముగియడం పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హర్షం వ్యక్తం చేశారు. అక్కడ ప్రశాంత వాతావరణంలో మోదీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందన్నారు. ఇది తమ ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయ మన్నారు. పీటీఐకి ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో అమిత్ షా జమ్మూ కాశ్మీర్ విషయంలో తమ ప్రభుత్వ భవిష్యత్తు లక్ష్యాలను వెల్లడించారు. కాశ్మీర్ వేర్పాటువాదులు కూడా ఈ ఎన్నికల్లో ఓటు వేశారని చెప్పారు.'ఈ ఎన్నికల్లో అక్కడ అత్యధిక పోలింగ్ మిగతా 7లో

తీవ్ర తుఫానుగా రెమాల్..

◆ ప్రధాని హై లెవెల్ మీటింగ్
◆ వెస్ట్ బెంగాల్‌కు జాతీయ విపత్తు దళం ద్వారా అన్ని రకాల సహాయం
◆ గంటకు 135 కిలోమీటర్ల వేగంతోనూ గాలులు వీచే అవకాశం
◆ రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది

న్యూఢిల్లీ,మే 26 : రెమాల్ తుపానుపై ప్రధాని మోదీ హై లెవెల్ మీటింగ్ నిర్వహించారు. వెస్ట్ బెంగాల్‌లో తీరం దాటనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.వెస్ట్ బెంగాల్‌కు జాతీయ విపత్తు మిగతా 7లో

చంపుతామని బెదిరిస్తున్నారు..!

◆ ఆమ్‌ఆద్మీపార్టీ ఎంపీ స్వాతి మలివాల్

న్యూఢిల్లీ,మే 26 : చంపేస్తామని, అత్యాచారం చేస్తామని తనకు బెదిరింపులు వస్తున్నాయని ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) ఎంపీ స్వాతి మలివాల్ అన్నారు. తన మీద సీఎం కేజ్రీవాల్ ఇంట్లో జరిగిన దాడి ఘటనపై ఓ యూట్యూబ్ ఛానల్‌లో వన్‌సైడ్ వీడియో పెట్టారని, ఆ తర్వాతే బెదిరింపులు ఎక్కువయ్యాయని మిగతా 7లో

ఆధార్‌పై రూమర్లు..

- క్లారిటీ ఇచ్చిన భారత విశిష్ట గుర్తింపు ప్రాధికారిక సంస్థ

న్యూఢిల్లీ,మే 26 : ఆధార్‌పై సోషల్ మీడియాలో ఇటీవల ఒక చర్చ విస్తృతంగా జరుగుతోంది. జూన్ 14 లోపు పౌరులు తమ వ్యక్తిగత వివరాలు అప్‌డేట్ చేయకపోతే ఆధార్ పని చేయదంటూ ప్రచారం మిగతా 7లో

ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు..?

పాట్నా,మే 26 : ముస్లింల ఓటు బ్యాంకు ముందు ఇండియా కూటమి అవసరమైతే ముజ్రా డ్యాన్స్ చేస్తుందంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేషనల్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు.ఇలాంటి వ్యాఖ్యలు చేసి ప్రధాని బిహార్‌ను అవమానించారని పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి మనోజ్ కుమార్ తరపున బిహార్‌లోని మిగతా 7లో

ఆర్మీ చీఫ్ పదవీకాలం పొడిగింపు

◆ పదవీకాలం పొడిగింపునకు కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ ఆమోదం
◆ మనోజ్ పాండే ఈ నెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది..

7లో

దూసుకొస్తున్న రెమాల్ తుఫాను..!

7లో

◆ బెంగాల్‌లో అల్లకల్లోలంగా మారిన తీర ప్రాంతం
◆ అర్ధరాత్రి బెంగాల్ సమీపంలో తీరం దాటే అవకాశం
◆ తుపాను ఎఫెక్ట్‌తో కోల్‌కతాలో పలు విమానాలను రద్దు
◆ ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు

రౌత్ సంచలన ఆరోపణలు

◆ గడ్కరీని ఓడించేందుకే వారు పనిచేశారు..
◆మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే సీఎం యోగిని మారుస్తారు..

ముంబై,మే 26 : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌పై శివసేన(ఉద్ధవ్) మిగతా 7లో

పట్టాలు తప్పిన గూడ్స్..

◆ గుంటూరు -సికింద్రాబాద్ మార్గంలో రైళ్లకు అంతరాయం
◆ మిర్యాలగూడలోనే నిలిచిపోయిన శబరి ఎక్స్‌ప్రెస్..
◆ రైలు తక్కువ స్పీడ్లో ఉండటంతో తప్పిన ప్రమాదం..

అమరావతి, మే 26 (ఆంధ్రపత్రిక) : గుంటూరు-సికింద్రాబాద్ మార్గంలో నల్గొండ జిల్లా దామచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గుంటూరు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తేన్న గూడ్స్ రైలు పక్కకు ఒరిగిపోవడంతో రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఆ సమయంలో రైలు తక్కువ మిగతా 7లో

పపువా న్యూగినియాలో దారుణం..

◆ కొండచరియల బీభత్సం ఘటన..670 మంది సమాధి
◆ కేవలం అయిదు మృతదేహాలు మాత్రమే వెలికితీత..
◆ ప్రాణాలతో ఉన్న వారిని సురక్షితమైన ప్రదేశాలకు తరలింపు
◆ బాధితులకు సహాయక సామగ్రి చేరవేయడంలో ఆటంకాలు

పపువా,మే 26 : పసిఫిక్ దేశమైన పపువా న్యూగినియాలోని ఎన్గా ప్రావిన్స్‌లో పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. శుక్రవారం నాటి ఈ ప్రకృతి విపత్తు కారణంగా తొలుత 100 మందికిపైగా మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. ఈ మిగతా 7లో

మాకు సాయం చేయండి



◆ మాల్దీవులు కష్టాల్లో ఉంది..సాయం చేసి ఆదుకోండి
◆ మాల్దీవులు అంతర్జాతీయ సాయానికి నోచుకోవడం లేదు
◆ మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు

మాలె, మే 26 : హిందూ మహాసముద్రం లో తట్టు ప్రదేశంలో ఉండే మాల్దీవులు అంతర్జాతీయ సాయానికి నోచుకోవడం లేదని ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు మిగతా 7లో

ఓట్ల లెక్కింపు పైన సీఈవో ఆదేశాలు..

◆ ఆర్వో సీల్ లేకున్నా పోస్టల్ బ్యాలెట్లు తిరస్కరించవద్దు
◆ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో వైసీపీకి భారీ ఊరట..
◆ రాష్ట్రంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు
◆ పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులు ఎవరికి ఓటు వేసారు..?

అమరావతి, మే 26 (ఆంధ్రపత్రిక) : ఏపీలో ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం సమాయత్తం అవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాట్లు చేస్తోంది. కౌంటింగ్, ఫలితంపైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది. ఓట్ల లెక్కింపు వేళ ముందుగా మిగతా 7లో

ఇండియా కూటమిదే అధికారం

◆ ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశానికి మేలు
◆ ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం పోస్టులు
◆ తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఫరీద్ కోట్,మే 26 (ఆంధ్రపత్రిక) : ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చట్టబద్ధంగా రైతులకు కనీస మద్దతు ధర అందిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

యూరప్ వలసల సంకేతం?

యూరప్‌ను వలసలు చుట్టుముట్టేస్తున్నాయి. ఈ ఖండంలోని చాలా దేశాలు విలవిలలాడి పోతున్నాయి. ప్రభుత్వాలు కూలిపోతున్నాయి. అల్లర్లు,నేరాలు,ఘోరాలు,అశాంతి ఆ దేశాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. వీటికి పరిష్కారం లభించకపోగా,మరింత రగిలే ప్రమాదఘంటికలే వినిపిస్తున్నాయి. వలసలు ఏ ఖండానికి,ఏ దేశానికి కొత్తకాదు.ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చినవారితోనూ, సక్రమంగా వలస వచ్చినవారితోనూ సమస్యలు పెరుగుతూనే వున్నాయి. భారతదేశం కూడా అందుకు మినహాయింపు కాదు. ప్రస్తుత అంశం యూరప్ విషయానికి వస్తే, వలసలు ప్రబలి, రోజుకొకరకమైన దుర్వార్త అక్కడి నుంచి వినాల్సివస్తోంది. ఇప్పటికే ఫ్రాన్స్‌లో అల్లర్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. నెదర్లాండ్‌లో ప్రభుత్వమే కూలిపోయింది. స్వీడన్‌లో ఘర్షణలు లేని రోజంటూ లేదు. స్విట్జర్లాండ్ లో అశాంతి రాజ్యమేలుతోంది. బెల్జియం, జర్మనీలో అల్లర్లు,నేరాలుఘోరాలకు అదుపే లేదు. మానవతా దృక్పథంతో శరణు ఇచ్చినందుకు యూరప్ మొత్తం మూల్యం చెల్లించాల్సి వస్తోంది. శరణుకోరి ఆ యా దేశాలలో ప్రవేశించినవారి సంఖ్య కోట్లకు చేరుకుంది. వీరంతా మిగిలిన సామాజిక సమస్యలను సృష్టించడమే గాక,రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారు. ప్రభుత్వాల మనుగడే ప్రశ్నార్థకమవుతోంది. యుద్ధాలు, అంతర్యుద్ధాల కారణంతో యుగొస్లావియా, ఉక్రెయిన్,సిరియా,ఆఫ్ఘనిస్థాన్ మొదలైన దేశాలలో బాధపడేవారు యూరప్ దేశాల వైపు వస్తున్నారు. అతి ప్రమాదకరమైన విధానాల్లో సముద్ర ప్రయాణాలు చేస్తూ, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.ముఖ్యంగా 2015లో వలసలు పెద్దఎత్తున పోటెత్తాయి.ఆ సంవత్సరాన్ని 'వలసల సంవత్సరం'గా అభివర్ణించారు.2007-2011మధ్య కూడా వలసలు పెద్ద సంఖ్యలోనే జరిగాయి. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదం పెరగడం కూడా వలసలపైన కీలక ప్రభావం చూపించింది, ఇంకా చూపిస్తూనే వుంది. 2022నాటికి వలసవచ్చిన జనాభా చూస్తే,జర్మనీలో 10.9మిలియన్లు, స్పెయిన్‌లో 5.4మిలియన్లు, ఫ్రాన్స్‌లో 5.3మిలియన్లు, ఇటలీలో 5మిలియన్లు ఉన్నట్లు సమాచారం. ఒక్క 2022లోనే యూరోపియన్ యూనియన్‌లో ఆశ్రమం కోరిన వారి సంఖ్య 6,32,430. అందులో ఆమోదం పొందిన వారి సంఖ్య 3.10 లక్షలు.ఇన్నేళ్ల పాటు వచ్చినవారు,వస్తున్నవారిలో అధికారికంగా కంటే అనధికారికంగా వచ్చిన వారి సంఖ్య అంచనాలకు మించి వుంటుంది. లక్షల్లో వలసవస్తున్న వీరిని కొన్ని దేశాలు అడ్డుకుంటున్నాయి. జర్మనీ వంటి కొన్ని దేశాలు మాత్రం ఆదుకుంటున్నాయి. పశ్చిమాసియా, దక్షిణాసియా,ఆఫ్రికా నుంచి పెద్ద సంఖ్యలో వలసలు జరిగాయి. అరబ్ విప్లవం తర్వాత టునీసియా, లిబియా,ఈజిప్ట్,యెమెన్, అల్జీరియా వంటి దేశాల నుంచి వలసలు వెల్లువెత్తాయి. చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారిలో ఎక్కువమంది గ్రీస్ ద్వారా వెళ్లినట్లు తెలుస్తోంది.వలసల ప్రభావం ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలపై పడుతోంది.నివాసం,ఉపాధి కల్పించడం ప్రభుత్వాలకు పెనుసమస్యగా మారింది. వివిధ సమాజాల మధ్య సాంస్కృతిక ప్రయాణం పెద్దసవాల్ విసురుతోంది. ప్రస్తుతం యూరప్ లో ప్రముఖంగా కనిపిస్తున్న ఈ జాఢ్యం మిగిలిన ఖండాలలోనూ రేపోమాపో శృతిమించకపోదు.భిన్న సంస్కృతులకు,మతాలకు నిలయమై,అనేక దాడులకు ఆలవాలమై,ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా అవతరిస్తున్న భారతదేశం వలసల విషయంలో, ముఖ్యంగా మిగిలిన దేశాల నుంచి అక్రమంగా చొరబడిన వారి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.యూరప్ వలసల అంశంపై ప్రపంచ దేశాధినేతలు దృష్టి పెట్టాలి. ఆ యా దేశాల అంతర్గత సమస్యలను అరికట్టడంలోనూ, మతోన్మాద ఉగ్రవాదం ప్రబలకుండా చూడడంలోనూ అందరూ కలిసి సాగాలి.యూరప్ అనుభవాలు మిగిలిన ఖండాలకు పెద్దగుణపాఠం!

మంచి ఆరోగ్య అలవాట్ల పట్ల నిబద్ధత ఉండాలి

ఆరోగ్య రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అనేక విషయాలు ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో మనం వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యం ఇంకా దూరంగా వుంది. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నాము. ఫార్మా, వ్యాక్సిన్‌ల రంగాల్లో ముందంజ వేసాము. కానీ మొత్తం మీద ఆరోగ్య రంగం అసమానతలతో ఉంది.ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. అవి రక్తపోటు, డయాబెటిస్, ఊబకాయం . సర్వ సాధారణంగా కన్పిస్తున్న ఈ మూడు ప్రమాదకర వ్యాధుల్నించి రక్షించుకునేందుకు ఏం జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తపోటు, డయాబెటిస్, ఊబకాయం ప్రపంచమంతా నిత్యం ఎదురవుతున్న ప్రధాన సమస్య. పోటీ ప్రపంచంలో నిత్యం ఎదురవుతున్న సవాళ్లు, కాలంతో పోటీ పడుతూ క్షణం తీరిక లేకుండా గడిపే పరిస్థితి, మానసిక విశ్రాంతి పూర్తిగా కరువై అనారోగ్యాల్ని కొని తెచ్చుకుంటున్న వైనం. వెరసి మనిషి జీవితాన్ని అన్ని విధాలుగా సవాలు చేస్తున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేది చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్య వెంటాడుతున్నాయి. ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి బీపీ, 30 ఏళ్లు నిండిన ప్రతి 8 మందిలో ఒకరికి మధుమేహం ఉంటున్న పరిస్థితి ఉందంటే, ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో 26 శాతం, పట్టణాల్లో 30 శాతం మంది బీపీ బాధితులున్నారు అంచనా. అదే డయాబెటిస్ విషయానికొస్తే పల్లెల్లో 20 శాతం, పట్టణాల్లో 25 శాతం షుగర్ బాధితులున్నారు. చాలామంది అవగాహన లేక, నిర్లక్ష్యంతో మాత్రమే ఈ రెండు ప్రమాదకర జబ్బులు నియంత్రించు కోలేకపోతున్నారని తెలుస్తోంది. కేవలం ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయని సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు లోనవడం కారణాలుగా ఉన్నాయి.భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధి అభివృద్ధి చెందుతుందని చెప్పింది. ఊబకాయం ఒక రకమైన వ్యాధి. భారతదేశంలోని ప్రజలు దీనిని ఒక సమస్యగా భావిస్తారు. ఊబకాయాన్ని ఒక వ్యాధిగా పరిగణిస్తే, ప్రజలు ఊబకాయం బారిన పడకుండా ఉండటానికి ప్రయత్నాలు చేస్తారు. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండటం అని నిర్వచించారు. శరీర కొవ్వు యొక్క ఖచ్చితమైన కొలత పొందడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధ మార్గం. బీఎంఐ, నడుము పరిమాణంలో కలిపి, శరీర కొవ్వు శాతాన్ని అంచనా వేయడానికి మార్గదర్శకంగా ఉపయోగించాలి. మీ ఎత్తు ఆధారంగా, బీఎంఐ ఆరోగ్యకరమైన బరువును గణిస్తుంది. ఇది శరీర బరువు కంటే మరింత ఖచ్చితమైన అంచనా కోసం ఎత్తు మరియు బరువు రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటుంది. అధిక శరీర కొవ్వుతో కూడిన రుగ్మత ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఊబకాయం తరచుగా వ్యాయామం మరియు సాధారణ రోజువారీ కార్యకలాపాల ద్వారా బర్న్ చేయబడిన వాటి కంటే ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వస్తుంది. ఒక వ్యక్తి యొక్క బాడీ మాస్ ఇండెక్స్ 25 లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు, అప్పుడు ఊబకాయం ఏర్పడుతుంది.శరీరంలో అధిక కొవ్వు తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఆహారం మరియు వ్యాయామం వంటి జీవనశైలి మార్పులు చికిత్సలో ప్రధానమైనవి. అదనపు కేలరీలు శరీరం ద్వారా కొవ్వుగా నిల్వ చేయబడతాయి. ప్రతిరోజూ ఎక్కువ కేలరీలు వినియోగించ పడుతున్నందున శరీరంలో అదనపు కొవ్వు నిల్వలను పొందడం కొనసాగిస్తుంది, ఇది ఊబకాయానికి దారితీస్తుంది మరియు అత్యంత తీవ్రమైన సందర్భాల్లో, అనారోగ్య ఊబకాయం. ఊబకాయం లక్షణాలు అనేక కాలాల తీవ్రమైన మరియు కొన్నిసార్లు ప్రాణాంతక వ్యాధులతో ముడిపడి ఉన్నాయి. భారతదేశంలో బీఎంఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బీఎంఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబకాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారిన పడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెకు కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బతింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి.మోకాలి నొప్పిస్థూల కాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీరం బరువు మరింత పెరిగి, అప్పుడు కీళ్ళు పై భారం పడుతోంది. కీళ్లు, పాదాలు ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.కాలేయం, మూత్రపిండాలు నష్టం శరీరంలో ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. జంక్ ఫుడ్, సాచురేటెడ్ సుగర్స్, శీతల పానీయాలు, కొవ్వు పదార్థాలు పూర్తిగా మానాలి. - డా.యం.అఖిల మిత్ర, ప్రకృతి వైద్యులు,

"నవభారత నిర్మాత పండిత నెహ్రూ"

- మే 27 చాచా నెహ్రూ వర్థంతి

హిందూ స్త్రీల దాస్య విముక్తికి, సమానత్వ సాధనకు కృషిచేసి సంఘ సంస్కరణ కర్తగా, స్వతంత్ర భారతావని సాంప్రదాయాలు, విధానాల రూపశిల్పిగా, నవభారత నిర్మాతగా, పేరెన్నికగన్నారు చాచా నెహ్రూ. వివాహం కనీస వయస్సును, 12 నుండి 15 కి పెంచడం, సతులు... పతుల నుండి విడాకులు తీసుకుని ఆస్తి వారసత్వ హక్కు పొందడం, వరకట్న పద్ధతిని చట్టవిరుద్ధం చేయడం, దేశ తొలి ప్రభుత్వాధినేతగా, సమాజ సంస్కరణలలో సఫలీకృతులయ్యారు, జవహర్ లాల్. న్యాయవాదిగా పరిపూర్ణ రాజకీయవేత్తగా, రచయితగా, దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానిగా, భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన నెహ్రూ-గాంధీ కుటుంబ అ మూల పురుషుడిగా సుపరిచితుడు అయిన నెహ్రూ, నేటి ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ నగరంలో కాశ్మీరీ బ్రాహ్మణ వంశంలో, ధనిక కుటుంబంలో, ప్రముఖ న్యాయవాది మోతిలాల్ నెహ్రూ, స్వరూప రాణిల తొలి సంతానంగా నవంబర్ 14, 1989లో జన్మించారు. సోదరీమణులైన కృష్ణ విజయలక్ష్మి పండిట్ లతో పాటు, "ఆనంద భవన్"లో ఆంగ్ల సాంప్రదాయ శిష్ట పద్ధతులలో పెరిగారు. బాల్యంలోనే హిందీ, సంస్కృతాలు, భారత సారస్వత గ్రంథాల పఠనా సక్తులు అయినారు. ఇండియన్ సివిల్ సర్వీసులో అర్హత పొందాలని తండ్రి కోరికను అనుసరించి, ఇంగ్లాండ్ నందలి హాగ్రో వెళ్ళాడు. పాఠశాల విద్య అక్కడ పూర్తిచేసి, 1907లో, కేంబ్రిడ్జ్ లో ప్రవేశ పరీక్ష రాసి, జీవశాస్త్ర అధ్యయనానికి కళాశాలకు వెళ్లి, 1910లో పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్ర అ అధ్యయనానికి ఇన్నెర్ టెంపుల్ వెళ్లి, 1912లో ఉత్తీర్ణుడై అక్కడే న్యాయవాద వృత్తి చేపట్టాడు. వెనువెంటనే భారతదేశానికి తిరిగి రావడం జరిగింది. 1919లో జలియన్వాలా బాగ్ దుర్ఘటనకు ప్రభావితుడై, కాంగ్రెస్ ఆధ్వర్యంలో, దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి ఆకర్షితుడై, సంగ్రామంలో తన శక్తులు లోడ్డుటకు ఉద్యుక్తుడయ్యాడు. మొదట మోతిలాల్ నెహ్రూ కుమారుని నిర్ణయాన్ని వ్యతిరేకించినా, తర్వాత ఆయన సైతం సంగ్రామంలో భాగస్వామి అయినాడు. అనంతరం మహాత్ముని నమ్మిన బంటుగా నెహ్రూ గుర్తింపు పొందాడు. ఆ సమయంలో 9 ఏళ్ళు జీవితం అనుభవించాడు. జీవితం సమయంలోనే 1334లో "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ', 1936లో తన జీవిత చరిత్ర 1946లో "ది డిస్కవరీ ఆఫ్ ఇండియా" రచనలు పూర్తిచేశాడు తొలిసారిగా గాంధీ నాయకత్వ పోరాటంలో, 1929లో భారత జాతీయ కాంగ్రెస్ నేతగా, లాహెూర్ సమావేశాలకు నాయకత్వం వహించాడు. 1936,1937,1940 లలో, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనాడు. యువకునిగా ఉన్న నాటి నుండే జాతీయ కాంగ్రెస్‌లో, వామపక్ష భావజాల ప్రభావితుడై, సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన ఆసక్తుడై, గాంధీ సలహాలతో, ప్రజాకర్షణ గల నేతగా, సంస్కరణవాదిగా స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్య భూమిక నిర్వహించి గాంధీ అనంతరం, రెండవ అగ్రశ్రేణి నాయకుడిగా గుర్తించబడి నాడు. 1916లో కాశ్మీరీ బ్రాహ్మణ వంశస్థులు రాలైన కమలా కౌల్ తో వివాహితుడైన నాడు. ఫలితంగా కుమార్తె ఇందిరా ప్రియదర్శిని 19 17 నవంబర్ 19న జన్మించింది. కమలా నెహ్రూ 19 46 లో క్షయ వ్యాధితో మృతి చెందగా, కుమార్తె ఇందిర, సోదరి విజయలక్ష్మిలపై, ఎక్కువగా ఆధార పడడం జరిగింది. 1947 నుండి 64 వరకు దేశ ప్రధానిగా ఉన్న నెహ్రూ, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు లో ప్రధాన పాత్ర పోషించి, 1952 లో దేశ తొలి ప్రధానిగా ఎన్నుకొనబడినాడు. 1947 ఆగస్టు 15న స్వతంత్ర్య భారత పతాకాన్ని ఎగరవేసిన తొలి భారతీయుడిగా, గౌరవం దక్కించుకున్న ఘనత ఆయనది. పార్లమెంటరీ తరహాలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛావాదం, పేద అణగారిన వారి పట్ల అనురాగం, ప్రధానిగా ఆయన రూపొందించిన విధానాలపై ప్రభావం చూపాయి. 1964 మే 27న తన 74వ ఏట పరమపదించాడు. పంచశీల సూత్ర అనువర్తిగా, అలీనోద్యమ స్థాపనకులలో ఒకరిగా, యుద్ధానం తర కాల అంతర్జాతీయ ప్రముఖుడిగా, గౌరవసూచకంగా "పండిట్"గా పిలువబడిన నెహ్రూ, సుధీర్ఘ పదవీకాలం అనుభవా న్ని రంగరింప చేసుకున్న కూతురు ఇందిర, మనమడు రాజీవ్, ప్రధాని పదవులు పొందడానికి స్ఫూర్తి పొందా రనాడంలో, రవంతైనా అతిశయోక్తి లేదు. - రామ కిష్టయ్య సంగనభట్ల

నిజాం సమరయోధుడు, పాత్రికేయుడు మాడపాటి రామచంద్రరావు

జననం: 1903మే 28
మరణం: 1952 డిసెంబరు 5

ప్రగతిశీల భావాలు గల అభ్యుదయవాది. ప్రజలు చైతన్యవంతులు కానిదే సమాజం అభ్యున్నతి చెందదని గాఢంగా విశ్వసించిన మహనీయుడు. వైద్య విద్య నభ్యసించటం కోసం బొంబాయి (ఇప్పటి ముంబై) వెళ్లి రాజా రామ్మోహన రాయ్ ఆశయాల పట్ల ఆకర్షితులై, అభిరుచిని పెంచుకొని చదువు వదిలేసి వచ్చిన సంస్కారవాది. సమాజంలోని దుష్ట సంప్రదాయాలను దునుమాడాలనే సదాశయంతో ముందుకు సాగిన సహృదయుడు. పత్రికా రచయితగా గుర్తింపు పొందటంతో పాటు కాంగ్రెసు పార్టీ ప్రచారం ధ్యేయంగా ముందుకు సాగరు మాడపాటి రామచంద్రరావు. మాడపాటి రామచంద్రరావు 1903 మే 28న జన్మించారు. ఖమ్మం జిల్లా, మధిర తాలూకా, ఎర్రుపాలెం వీరి జన్మస్థలం. తల్లి వెంకట్రామమ్మ, తండ్రి తిరుమలరావు. సాహితీ విమర్శకునిగా, అనువాదకునిగా, జీవితచరిత్రకారునిగా, రచయితగా గుర్తింపు పొందిన మాడపాటి హనుమంతరావుకి రామచంద్రరావు అన్న కుమారుడు. రామచంద్రరావు జన్మించిన సంవత్సరమే హనుమంతరావు మెట్రిక్యులేషన్ పాసయ్యారు. అన్న కొడుకును అల్లారుముద్దుగా చూడటంతో పాటు వీలున్నప్పుడల్లా తన ఆశయాలను రామచంద్రరావుకు వినిపిస్తుండే వారు. సంస్కర్తగా, మేధావిగా, కళా పిపాసిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా రామచంద్రరావు గుర్తింపు పొందటానికి హనుమంతరావు ప్రేరణ బాగా ఉపయోగపడిందని వారి సన్నిహితులు చెపుతుండేవారు. రామచంద్రరావు విద్యాభ్యాసం ఎర్రుపాలెంలో మొదలై మధిర, ఖమ్మంలలో కూడా సాగింది. అనుయాయుల ప్రోద్బలంతో వైద్య విద్య నభ్యసించటం కోసం బొంబాయి వెళ్లి రెండేళ్ళ పాటు వైద్య విద్య నభ్యసించారు. అప్పటికి దేశ స్వాతంత్ర్య సమరం ముమ్మరమైంది. దానికి తోడు రాజా రామ్మోహన రాయ్ సంస్కరణల పట్ల ఆకర్షితుడయ్యాడు. బొంబాయి చదువు వదిలేసి హైదరాబాదు వచ్చేశారు. హైదరాబదు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరి డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆ తర్వాత పూణే వెళ్లి యల్.యల్.బి. పట్టా అందుకొని హైదరాబాదు వచ్చి, న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. కొంతకాలం మధిరలో, కొంతకాలం హైదరాబాదులో న్యాయవాదిగా కొనసాగారు. ఆ కాలంలోనే సామాన్యుని కష్టాలు, కడగండ్లు అవగతం చేసుకొన్నారు. క్రమంగా రామచంద్రరావు దృష్టి రాజకీయాల వైపు మళ్ళింది. ఊహ తెలిసినప్పటి నుంచి సంస్కరణవాదిగా గుర్తింపు పొందటం వల్ల సినిమా దర్శకులు గూడవల్లి రామబ్రహ్మంతో పరిచయం ఏర్పడింది. అదే సమయంలో రామబ్రహ్మం "ఇల్లాలు" సినిమా నిర్మిస్తున్నారు. ఆ చిత్రానికి రామచంద్రరావు అసిస్టెంటు డైరెక్టరుగా పని చేశారు. ఆ సినిమాకు మంచి గుర్తింపు రావటంతో, ఆ సినిమా సాంకేతిక నిపుణలకు కూడా పేరు వచ్చింది. అటు తర్వాత "రైతు బిడ్డ" చిత్రానికి కూడా సహాయ దర్శకునిగా పని చేశారు. ఆ చిత్రం కూడా విజయవంతమైంది. ఆ కాలంలోనే పత్రికారంగం వైపు దృష్టి సారించారు. ఆ కాలంలో వెలువడిన "ప్రజామిత్ర" వారపత్రికలో వారి వ్యాసాలు ప్రచురితమవుతూ ఉండేవి. పత్రికారంగం వైపు మొగ్గు చూపి, సినిమారంగానికి దూరంగా జరిగారు. ఆ కాలంలో హైదరాబాదు నిజాం నవాబుల పాలనలో ఉండేది. నవాబుల, వారి తాబేదారుల నిరంకుశత్వానికి ప్రజానీకం అనేక ఇబ్బందులు పడటం గమనించి, వాటి గురించి వ్యాసాలు గుప్పించటం ప్రారంభించారు. నిజాం పాలకుల ఆగడాలను అంతమొందించటం కోసం ఆంధ్ర స్టేట్ కాంగ్రెసు అహర్నిశలూ శ్రమిస్తుండేది. 1938 నాటికి రామచంద్రరావు విజయవాడ నుంచి వెలువడుతున్న "ఆంధ్రవాణి" పత్రికలో చేరారు. స్టేటు కాంగ్రెసు ఉద్యమానికి సంబంధించిన వార్తలు, వ్యాసాలు బహుళంగా రాసి ఉద్యమానికి బలం చేకూర్చారు. 'సర్దార్'గా గుర్తింపు పొందిన జమలాపురం కేశవరావు ధైర్యసాహసాలు, త్యాగనిరతి గురించి చక్కని వ్యాసాలతో ప్రత్యేక సంచిక ముద్రించారు. కేశవరావు వయసులో రామచంద్రరావు కన్నా ఐదేళ్ళు చిన్న. ఇద్దరూ జన్మించింది ఎర్రుపాలెంలోనే. స్వగ్రామమనే అభిలాష వల్ల ఆయనకు మంచి ప్రాతినిథ్యం ఇస్తూ రచనలు చేసేవారు రామచంద్రరావు. 1946లో స్టేట్ కాంగ్రెసుపై నిషేధం తొలగించిన అనంతరం స్వామి రామానందతీర్థ దానికి అధ్యక్షునిగా ఎన్నిక కాగా, రామచంద్రరావు ప్రాదేశాచార్యులు, కార్యదర్శులుగా నియమితులయ్యారు. వీరు ముగ్గురు నిజాం నవాబును గద్దె దించటానికి అనేక పథకాలు రూపొందిస్తూ ఉండేవారు. ఆ సమయంలోనే స్వామీజీ అరెస్టయ్యారు. స్టేట్ కాంగ్రెసు పోరాట కమిటీ కార్యాలయం మద్రాసుకు తరలించినప్పుడు రామచంద్రరావు యాక్షన్ కమిటీ సభ్యునిగా ఉండి పోరాటం నడిపారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ప్రారంభించినప్పుడు కీలక పాత్ర పోషించారు. ఆ పోరాటానికి అంగ, అర్థ బలం సమకూర్చటానికి రామచంద్రరావు ఎంతో కృషి చేశారు. హైదరాబాదులో గాంధీ భవన్ నిర్మాణంలో రామచంద్రరావు కీలక పాత్ర పోషించారు. నిర్మాణం పూర్తయ్యాక గాంధీ భవన్ మేనేజింగ్ ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమితులయ్యారు. నిజాం పాలన అంతరించి పోయాక, కాంగ్రెసు పార్టీకి పునర్జీవనం ప్రసాదించబడ్డాక రామచంద్రరావు కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక పునర్జీవనం, సంఘ సంస్కరణలకు ప్రాధాన్యతలు కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. నిత్యం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ ముందుకు సాగిన రామచంద్రరావు యాభై ఏళ్ళు నిండకుండానే 1952 డిసెంబరు 5న కన్నుమూశారు. - దాసరి ఆళ్వారస్వామి

బాల శబరి..! భక్త శబరి..!!

శబరి' ఒక కోయజాతి పిల్ల. వయసు ఎనిమిది సంవత్సరాలు. అడవిలో నివాసం. అంత చిన్న వయసు పిల్లకు పెళ్ళిచేయదలిచాడు ఆమె తండ్రి. ఆ సందర్భంగా పెళ్ళివారికి విందు చేయడంకోసం సజీవంగా ఉన్న వంద మేకలను ఇంటి చుట్టూ కట్టివుంచాడు. వాటిని చూసి శబరి తండ్రిని అడిగింది "రేపు నీకు పెళ్ళి! వచ్చే అతిథులకు విందు చేయడానికే యీ మేకలు !" అని చెప్పిన తండ్రి అది విని శబరి భయాందోళనకు గురియైంది. తమ సంతోషంకోసం, ఆకలి తీర్చుకోవడం కోసం జీవహింస తగదని వాటిని చంపవద్దన్న శబరి మాటలను, చిన్న పిల్ల మాటలుగా జమకట్టి, ఆమెను లెక్క చేయకుండా తండ్రి అక్కడనుండి వెళ్ళి పోయాడు. రేపు తన పెళ్ళికోసం చావబోతున్న ఆ అమాయక జీవాలను చూస్తూ వుంటే బాల శబరి మనసు ద్రవించిపోయినది. 'ఏం చేస్తే ఈ మేకల ప్రాణాలు దక్కుతాయా?' అని ఆలోచిస్తూ, ఎవరి కంటపడకుండా వెంటనే ఇల్లు వదలి వెళ్ళి పోయింది. అలా ఎంతో దూరం నడచి నడచి అలసి పోయింది. పూర్తిగా డస్సిపోయి గంగాతీరానికి వచ్చిన శబరి దోసెడు గంగాజలం త్రాగింది. సమీపమున మతంగ మహర్షి ఆశ్రమం వున్నది. శబరికి అది ముని ఆశ్రమమని తెలియదు. అలసిపోయి కాళ్ళు ముందుకు సాగక ఆశ్రమ వాకిలిలో పడుకుని నిద్రపోయింది. సూర్యోదయానికి ముందే లేచి తాను ముందు రోజు నీళ్ళు త్రాగిన గంగ వద్దకు స్నానానికి వెళ్ళింది. మార్గం అంతా అడవి ముళ్ళు, దొంకలతో నిండి వుంది. అరుణోదయకిరణాల వెలుగులో దోవలోని ముళ్ళను తొలగించుకుంటూ, మార్గాన్ని శుభ్రపరుస్తూ గంగా తీరం చేరుకుంది. ఆశ్రమంలోని మతంగ మహర్షి ప్రాతఃకాలమున లేచి, గంగలో స్నానం చేయడానికి బయలు దేరి వెళ్ళాడు. మార్గమంతా చెత్తా, చెదారం లేకుండా శుభ్రంగా వుండడం చూసి శిష్యులను అడిగాడు. అప్పుడు ఒక శిష్యుడు "ఆచార్యా! నిన్న సాయంకాలం ఒక బాలిక మన ఆశ్రమ వాకిలి వద్దకు వచ్చి నిద్ర పోయినది. ఉదయాన లేచి మార్గాన్ని శుభ్రపరచి ఇప్పుడు గంగలో స్నానం చేస్తున్నది." అని తెలిపాడు. గంగ ఒడ్డుకి వెళ్ళిన మహర్షి, ఆ బాలికను చూడగానే విస్మయం చెందాడు. భవిష్యత్ లో ఆ బాలికకు కలగబోయే అదృష్టానికి అబ్బురపడ్డాడు. జ్ఞానదృష్టి గల మతంగముని, మహావిష్ణువు అవతారమైన శ్రీరాముని దర్శనం చేసుకొనే భాగ్యశాలియని అని తెలుసుకున్నాడు. శిష్యులను పంపి ఆ బాలికను పిలిపించాడు. తాను నిద్రించిన ఆశ్రమం మతంగ మునిదని తెలుసుకున్నది బాలిక. భయభక్తులతో మహర్షి దగ్గరకు వెళ్ళి కాళ్ళమీద పడి "ఆచార్యా! ఇది మీ ఆశ్రమమని తెలియక నిద్ర పోయాను మన్నించండి. ఈ దాసురాలి పేరు శబరి. నా తండ్రి నాకు పెళ్ళి చేయదలచి విందు కోసం వంద మేకలను చంపాలని నిశ్చయించాడు. జీవహింస మహా పాపం. నా తండ్రి ఆ పాపం చేయడం నాకు ఇష్టము లేదు. అందు వలన నేను ఇల్లు వదలివచ్చేశాను. ఇంక నేను వెడతాను ఆచార్యా!" అని బయలుదేరుతున్న ఆమెను ఆపుచేశాడు మహర్షి. బాలా..శబరీ ! నీవు నా ఆశ్రమానికి రావడంనా భాగ్యం. చాలా కాలం తర్వాత శ్రీ మహావిష్ణువు ఇక్ష్వాకుల వంశంలో శ్రీ రామునిగా అవతరించబోతున్నాడు. ఆ అవతార పురుషుని దర్శనంతో నీ జన్మ పునీతమవుతుంది. అంతవరకు నీవు నా ఆశ్రమంలోనే నివసించు. ఈనాటి నుండి సదా శ్రీ రామనామాన్ని జపించు. అవతార పురుషుడైన శ్రీరాముడే ఈ ఆశ్రమానికి వచ్చి నీకు దర్శన భాగ్యం కలిగిస్తాడు." అని అన్నాడ మహర్షి. ఆచార్యుని దివ్యవాక్కులకు బాల శబరి పులకించిపోయింది. ముని పాదాలకి భక్తితో వందనం చేసినది. ఆనాటినుండి శబరి ముని వాటికలోనే పరమ పవిత్రంగా శ్రీరామ నామాన్నే జపిస్తూ శ్రీరాముని దర్శనానికై ఎదురు చూసింది. శబరి కోరిక నెరవేరింది. శ్రీరాముడు, లక్ష్మణ సమేతుడై తన ఆశ్రమానికి వచ్చాడు. ఎప్పుడు వచ్చాడు? బాల శబరి, కన్యయై, యువతిగా మారి, ప్రౌఢ వయసుదాటి, వృద్ధాప్యం మీదపడి ఒడలంతా ముడతలుపడి, తలముగ్గుబుట్టగా మారి, దృష్టి క్షీణించి లేచి నడవలేని స్థితిలో వున్నప్పుడు శ్రీరాముడు శబరికి దర్శనభాగ్యం కలిగించాడు. ప్రేమతో, భక్తితో ఆమె రుచి చూసి పెట్టిన ఎంగిలి పండ్లను భుజించి శబరిని ధన్యురాలిని చేశాడు. వృద్ధ శబరి భక్తి తత్పరతను లోకానికి విదితం చేశాడు శ్రీరాముడు. శ్రీరాముని దర్శనంతో, స్పర్శతో వృద్ధశబరి తన యావజ్జీవ కష్టాలు, వేదన, ఎదురు చూపులు అన్ని మరచిపోయి రాముని సన్నిధిలో పునీతురాలయింది.

-సేనాధిపత్యం రమేష్

మురుగు కాలువను తవ్వించి
పంట పొలాలను కాపాడండి..
రైతు సంఘం నాయకుడు గౌరిశెట్టి నాగేశ్వరరావు

బంటుమిల్లి 26 మే (ఆంధ్రపత్రిక) : బంటుమిల్లి మండలంలోని మలపరాజు గూడెం లో కొత్తపల్లి మైనర్ మురుగు కాలువ తుమ్మిడి మురుగు కాలువల్లో కలవటానికి సుమారు మూడు కిలోమీటర్లు ఉంటుంది, దీని పరిధిలో దాదాపు 300 ఎకరాలు పంట పొలాలు ప్రతి సంవత్సరం ముంపు కు గురవుతున్నాయి అని రైతులు వాపోతున్నారు. గతంలో సుమారు 8 సంవత్సరాల క్రితం తవ్వకం జరిగిందనేది రైతులు చెబుతున్నారు .ఈ మధ్యకాలంలో అక్కడక్కడ గుర్రపు డెక్క, తూడు ను తొలగించడం జరిగిందని, అయినను ప్రతి సంవత్సరం భారీ వర్షాలు వచ్చినప్పుడు పంట పొలాలు ఈ ప్రాంతమంతా మోకాలు లోతు నీళ్లలో కొన్ని రోజులపాటు నిలబడి ఉండటం జరుగుతుంది, గత సంవత్సరం సార్వపంట వేసినప్పుడు కూడా విత్తనాలు మొలకెత్తిన సందర్భంలో భారీ వర్షాలు పడటం వలన అవి కుళ్ళి దెబ్బతినడం జరిగింది మరల రైతులు నాట్లు వేసుకోవడం జరిగింది మీ చౌంగ్ తుఫాన్ ప్రభావం వలన భారీ వర్షాలకు పంట పొలాలు దాదాపు వారం , పది రోజులు పాటు నీళ్ల మునిగి ఉండటం వలన పంట కూడా దెబ్బతినడం జరిగింది, ఈ విధముగా రైతులు నష్టపోవడం జరుగుతున్నది, కావున ప్రభుత్వం ,సంబంధిత అధికారులు ఈ కొత్తపల్లి మైనర్ మురుగు కాలవను తవ్వించి రైతుల పంటపొలాలను కాపాడాలని కోరుచున్నారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి

నాగేశ్వరరావు రైతులు చెబుతున్న ఇబ్బందులు కూడా ప్రభుత్వం అధికారులు పరిగణలో తీసుకుని ఈ డ్రైనేజీనీ వెంటనే తవ్వకం జరిపి రైతులను, పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని అధికారులు ను డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో ఈ డ్రైనేజీ సమస్య ఉంది కావున ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా,పంట నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూసనపూడి పరంధామయ్య ,దర్శకరరావు శ్రీహరి రామకృష్ణ ,తిరుమల హనుమాన్ ,అల్లాడి సురేంద్ర అల్లాడి పరుశురామయ్య, పుప్పాల సీతారామస్వామి, గుండా బత్తుల రామకృష్ణ, కసెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న
17 నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలి
- ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు డిమాండ్

నూజివీడు 26 మే (ఆంధ్రపత్రిక) : స్థానిక నూజివీడు అమర్ భవన్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో చలసాని రామారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయంలో పనిచేసే ఐసీ ఆర్పీ అంతర్గత కార్యకర్త ల జీతాలు వెంటనే విడుదల చేయాలి, వీరు జీతాలు 17 నెలలుగా పెండింగ్లో ఉండటం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ 2007 లో వెలుగు ఆఫీస్ ద్వారా (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) మొదలయ్యి తరువాత (జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్) ఇప్పుడు (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్)గా అప్పటి నుండి ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది, ఈ ఐ సి ఆర్ పి లకు గ్రామాల్లో పని చేసే వారికి నెలకు జీతం 6000 రూపాయలు, పక్కనే ఉన్న గ్రామాల్లోకి వెళ్లి పనిచేసే వారికి నెలకు 9000 వేలు జీతం, వేరొక మండలంలోకి వెళ్లి పని చేసే వారికి నెలకు 14000 వేలు జీతం ఇస్తున్నారు,వీరి పై క్యాడర్లో (మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్)(మాస్టర్ ట్రైనర్)లు పనిచేస్తున్నారు.ఈ ప్రాజెక్టు రైతు సాధికార సంస్థ క్రింద పనిచేస్తుంది, దీనిని (ఏపీ సి ఎన్ ఎఫ్) ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫామింగ్ చైర్మన్ గా ముఖ్యమంత్రి గారు ఉంటారు, వైస్ చైర్మన్ గా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఉంటారు, ప్రకృతి వ్యవసాయ కార్మికులుగా పనిచేస్తున్న వీరికి టిఎడిఎలు లేవు, పిఎఫ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం లేదు, వీరికి డిఎడిఎలు ఇవ్వాలి, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, వీరిని సీనియార్టీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, వీరు నెలకు 25 రోజులు పని చేయాలి, వీరి పని విధానం రైతులకు వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాలు, పంట ఎలా వేయాలో , అధిక దిగుబడులు,అధిక ఉత్పత్తి ఎలా తీసుకురావాలో డ్వాక్రా సంఘాల గ్రూప్ మీటింగ్ ల ద్వారా మోటివేషన్ చేస్తారు, ఇంకా రైతులు నాచురల్ గా ఎరువులు, కషాయాలు ఎలా తయారు చేసుకోవాలో నేర్పుతారు, ఇలాంటి వీరికి గత 17 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు విడుదల చేయకపోవడంతో వీరి ఫ్యామిలీలు ఇంట్లో పూట గడవక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫార్మింగ్ లో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఏఐటియు సి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు పాల్గొన్నారు

రాజకీయ నేతలకు రోల్ మోడల్ మండలి బుద్ధ ప్రసాద్
- వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి

గుంటూరు, 26 మే (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నేతలకు మాజీ మంత్రివర్యులు మండలి బుద్ధ ప్రసాద్ రోల్ మోడల్ గా వుంటున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని సమాజాన్ని ముందుకు నడపాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈనెల 26వ తేదీన అవనిగడ్డలో గాంధీజీ క్షేత్రంలో మండలి బుద్ధ ప్రసాద్ 68వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుప్రసిద్ధ సాహితీవేత్త కీర్తిశేషులు శ్రీ రమణ రచించిన వ్యాస రమణీయం ను మండలి బుద్ధ ప్రసాద్ కు అంకితం ఇచ్చినారు .వ్యాస రమణీయంను సుప్రసిద్ధ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ గజల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మండలి బుద్ధ ప్రసాద్ తెలుగు భాష ఉద్యమ నేతయని, నిరంతరం సమస్యలపై అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను చూపే దిక్సూచి అని కొనియాడారు. నిస్వార్థంతో, నిజాయితీగా ప్రజల కోసం తపన పడే మహనీయులని కొనియాడారు. మంత్రిగా, ఉపసభాపతిగా, శాసనసభ సభ్యునిగా, అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పలు పదవులను అధిరోహి0చి వాటికి వన్నె తెచ్చి నారన్నారు .ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ రాజకీయాలు పవిత్రమైనవిగా ఉండాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి రాజకీయ వ్యవస్థ సరైన వేదిక అని అన్నారు. రాజకీయాలలో డబ్బు పాత్ర తగ్గి, నైతికతకు ప్రాధాన్యత పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో గజల్ మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ పూర్వ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కొప్పర్తి రాంబాబు, వివిఐటి వ్యవస్థాపకులు వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ కార్యదర్శి మోదుగుల రవికృష్ణ, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి పూర్ణ చందు, నవ్యాంధ్ర రచయితల సంఘం వ్యవస్థాపకులు టి.అరుణ, కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, అఖిలభారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తీ వీరాంజనేయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు రైతు నేస్తం కొసరాజు వెంకటేశ్వరరావు, దండమూడి సుమతి రామ మోహన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్టర్ రావెల సాంబశివరావు లతోపాటు వివిధ ప్రాంతాల నుండి తెలుగు భాష అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మండలి బుద్ధ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

శ్రీకాకుళం హైస్కూల్‌లో 10వ తరగతి ఫలితాలలో
సత్తా చాటిన త్రివేణికి 5,000/- బహూకరణ



ఘంటసాల 26 మే (ఆంధ్రపత్రిక) : కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ నియో జకవర్గ కూటమి అభ్యర్థి డా.మండలి బుద్ధప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు తాడికొండ చిన్న మరియు జనసైనికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. హైస్కూల్ లో 10వ తరగతి ఫలితాలలో సత్తా చాటిన త్రివేణికి సన్మానం చేసి తాడికొండ చిన్న మరియు ధానభనేని పిచేశ్వరరావు సహకారంతో 5,000/- అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల చౌదరీ బాబు, తాడికొండ చిన్నలు మాట్లాడుతూ ఘంటసాల మండలంలో శ్రీకాకుళం పాఠశాలలోని విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుల వారికి, ఉపాధ్యాయుల కృషికి వారు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, శీలంవారి పాలెం, అచ్చం పాలెం, సూరపనేనివారి పాలెం, వీరమాచినేనివారి పాలెం, పాపవినాశనం, తెలుగురావు పాలెం గ్రామాల నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టం కట్టిన మానవత

లక్ష్మీపురం, 26 మే (ఆంధ్రపత్రిక) : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కొరిటాల ఇందిర శేషగిరి రావు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన బాల బాలికలను మరియు అందుకు తోడ్పాటు అందించిన పాఠశాలల యాజమాన్యాన్ని ఘనంగా సత్కరించారు.లక్ష్మీపురం మెయిన్ రోడ్ నందు గల ఏపీ కాటన్ అసోసియేషన్ హాల్ లో డాక్టర్ నూతలపాటి అరవింద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ ఈ వి నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి సమాజంలో కేవలం విద్య ద్వారానే సరైన గుర్తింపు, గౌరవం లభిస్తుందని తెలియజేస్తూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రతి ఏటా 18 వేల రూపాయల వ్యక్తిగత విరాళాన్ని ప్రకటించారు.విశిష్ఠ అతిథిగా హాజరైన కొరిటాల ఇందిర శేషగిరి రావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత కె శేషగిరి రావు గారు మాట్లాడుతూ స్వదేశంపై గల మక్కువతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మానవత అధ్యక్షులు పి విమలకుమారి సంస్థ చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు.మానవత చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చి దిద్దడంలో గురువులది ప్రధాన పాత్ర అని కొనియాడారు.డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో గుంటూరు పట్టణంలో ఆరు పాఠశాలల నుండి 590కి పైగా మార్కులు సాధించిన పది మంది బాల బాలికలకు కొరిటాల ఇందిర శేషగిరిరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రెండు వేల రూపాయల నగదు బహుమతితో పాటుగా జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అదేవిధంగా పలు విద్యార్థినీ విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించేందుకు కారకులైన పంతొమ్మిది పాఠశాలల నిర్వాహకులను జ్ఞాపిక మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.రేట్ పెయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి నారాయణరెడ్డి ప్రతిభ కలిగిన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా 30 వేల రూపాయల ఆర్థిక బహుమతిని అందజేయనున్నట్టు తెలిపారు. ఓ పండుగలా జరిగిన ఈ కార్యక్రమంలో మానవత కోశాధికారి టీవీ సాయిరాం, డైరక్టర్లు రామబ్రహ్మం, బిఎన్ మిత్ర, మహిళా విభాగం చైర్మన్ విజయలక్ష్మి, ఇతర సభ్యులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విచ్చేసిన అతిథులకు మరియు సన్మాన గ్రహీతలకు మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం కూడా జరిగింది.

సమాచార హక్కు చట్టం బోర్డులో పాత పేర్లు

కలిదిండి మే 26 (ఆంధ్రపత్రిక) : ఎంపీడీవోలు మారి చాలా నెలలు అవుతున్న, సమాచార హక్కు చట్టం బోర్డులో ఇంకా పాత పేర్లు దర్శనమిస్తున్నాయి. ఇది కలిదిండి మండలంలోని, మట్టగుంట సచివాలయం వద్ద కనిపిస్తుంది. రెండేళ్ల క్రితం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో పార్థసారథి పేరును బోర్డులో ఇంకా మార్చలేదు. అలాగే పంచాయతీ విస్తరణ అధికారి పేరును, గ్రామపంచాయతీ కార్యదర్శి పేరును మార్చలేదు. ఆయన బదిలీ అయిన తర్వాత ఒకరు,ఇద్దరు ఎంపీడీవోలు మారారు. ప్రస్తుతం ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై దినతేజ్ ఇక్కడికి వచ్చారు. ఆయన వచ్చి, నెలలు రోజులు అవుతున్నా.. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులలో బదిలీ అయి వెళ్ళిన అధికారుల పేర్లు కనిపించడం గమనార్హం. దీన్ని బట్టి సమాచార హక్కు చట్టంపై అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుందని పలువురు పెదవి విరుస్తున్నారు.

పండగ వాతావరణంలో
శ్రీ గురవమ్మ అమ్మవారి వార్షిక జాతర

మోపిదేవి 26 మే (ఆంధ్రపత్రిక) : మోపిదేవి మండలంలోని ఉత్తర చిరువోలులంక గ్రామం లో కొలువు తీరిన శ్రీ గురవమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం పండగ వాతావరణంలో జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ నడకుదిటి గోవిందరాజులు ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారిని డప్పు, తీన్ మార్ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా కృష్ణా నదికి తీసుకువెళ్లారు.

స్థానమాచరించిన అనంతరం పోతురాజు తండ్రితో కలిసి అమ్మవారు ఎడ్ల బండి పై తరలిరాగా, మహిళా భక్తులు నీళ్లు ఓరబోసి పసుపు, కుంకుమలు సమర్పించారు.శ్రీ గురవమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంతో గ్రామంలో పండగ వాతావరణం చోటుచేసుకుంది.

విద్యార్థుల మేధస్సును పెంచే
చదరంగం పోటీలు అవసరం

మైలవరం, మే 26: (ఆంధ్రపత్రిక) : మైలవరం శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని, విద్యార్థులచే పంచతంత్ర కథలు పుస్తకాలు చది వించి చెప్పించారు. తదుపరి తిరు వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫిజి కల్ డైరెక్టర్, అధ్యాపకులు కే. నాగరాజు పర్యవేక్షణలో విద్యార్థినీ, విద్యా ర్థులకు చదరంగం పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

గూడూరు మండల
కార్యకర్తల ఆత్మీయ సమావేశం
కాగిత కృష్ణ ప్రసాద్

పెడన 26మే (ఆంధ్రపత్రిక) : పెడన నియోజకవర్గం గూడూరు మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు మండలం లోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకు లను, కార్యకర్తలను ఆత్మీయంగా కలిసిన పెడ న నియోజకవర్గం జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్.కాగిత కృష్ణ ప్రసాద్ ను పూలమాల లతోను మరియు శాలువాలతో సత్కరించిన మండల నాయకులు, కార్యకర్తలు.

శ్రీశ్రీశ్రీ మోకమ్మ తల్లి జాతర మహోత్సవం
ఉప్పాల రాము

కృత్తివెన్ను 26 మే (ఆంధ్రపత్రిక) : కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామం శ్రీశ్రీశ్రీ మోకమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొని మోకమ్మ తల్లిని దర్శించుకున్న పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితురాలికి
విక్కుర్తి శ్రీనివాస్ చేయూత

కోడూరు 25మే (ఆంధ్రపత్రిక) : కోడూరు మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితురాలు బెల్లంకొండ రత్నకుమారికి పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ చేయూతనందించారు.గత కొద్దిరోజుల క్రితం రత్నకుమారికి చెందిన గృహం అగ్నికి ఆహుతయింది. అగ్ని ప్రమాదంలో గృహంతో పాటు గృహ ఉపకరణాలు మొత్తం ప్రమాదంలో దగ్ధమయ్యాయి.విషయం తెలుసుకున్న విక్కుర్తి ఆదివారం బాధితురాలు రత్నకుమారికి రూ. పదివేల రూపాయలు నగదు, బియ్యం కట్ట అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, పెద్ది భాస్క రరావు, మాచర్ల భీమయ్య, బడే వీరబాబు, బడే గాంధీ, పరిశే నాగమల్లేశ్వరరావు, నాగం బాపయ్య, వర్రే బసవరావు, మేరుగు విజయరాజు, బర్మా బుజ్జి, వి.ఎస్.ఆర్ యూత్ యువకులు పాల్గొన్నారు.

ఘనంగా మండలి బుద్ధ ప్రసాద్
జన్మదిన వేడుకలు..!

అవనిగడ్డ 26 మే (ఆంధ్రపత్రిక) : కొక్కిలిగడ్డ నాగేంద్ర వర్మ కమతం నరేష్ ఆధ్వర్యంలో మండలి బుద్ధ ప్రసాద్ 68వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సంద ర్భంగా జన సైనికులు కేక్ కట్ చేసి బుద్ధప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలిపా రు.మండలి బుద్ధ ప్రసాద్ నాయ కత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలవాలని ఆకాంక్షిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తుంగల నరేష్,వార్డు మెంబర్ కమ్మిలి సాయి భార్గవ్, మాడివాడ రాము, గోళ్ళ మణికంఠ, బత్తుల పవన్ కళ్యాణ్, విశ్వనాథపల్లి సతీష్, విశ్వనాదపల్లి రాజు(జల్సా), నక్కా విజయబాబు , తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి
నలుగురికి తీవ్ర గాయాలు

నూజివీడు 26 మే (ఆంధ్రపత్రిక) : కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రేమల్లె మోహన్ స్పీన్టెక్స్ క్వార్టర్స్‌లో అగ్నిప్రమాదం జరిగింది.వివరాలు ఇలా వున్నాయి రోజులా డ్యూటీ ముగించుకుని షిఫ్ట్ దిగి క్వార్టర్స్‌కి వెళ్లి వంట వండుదామని గ్యాస్ పొయ్యి వెలిగించగా ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో నలుగురికి తీవ్ర గాయాలు వెంటనే వారిని ఫ్యాక్టరీ సిబ్బంది నూజివీడు ప్రభుత్వ తరలించి చికిత్స అందించారు.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన సాయినాథ్ (27) లక్ష్మి భాయ్(20),వనిత (30) ,దేవరాజ్ (2) తీవ్ర గాయాలయ్యాయి వీరంతా తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ కు చెందిన వారిగా గుర్తించారు.నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించి పోలీసులకు సమాచారం అందించారు నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు.

శాంతి భద్రతల పరిరక్షణలో
పోలీస్ శాఖకు సహకరించాలి

-శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు... -డీఎస్పి కంజక్షన్.....

హిందూపురం, మే 26 (ఆంధ్రపత్రిక) : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నా సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని హిందూపురం డి.ఎస్.పి కంజాక్షన్ తెలియజేశారు.



జిల్లా ఎస్పీ ఎస్వి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం గాంధీ సర్కిల్లో హిందూపురం సబ్ డివిజన్లోని , సివిల్, ఏఆర్ పోలీసులు, మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బంది వివరించారు. ముందుగా ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు

వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రో కంట్రోల్ చేయుటకు మొదటగా హెచ్చరికలు వినకపోతే పై అధికారుల అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించుట, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించుట, లాఠీ చార్జ్ చేపట్టుట, డమ్మీ బుల్లెట్స్ , ఫైరింగ్ చేయుట. అప్పటికి పరిస్థితి అదుపులోకి రాక పోతే ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన డీఎస్పీ తెలిపారు. మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది. ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారనే దాని గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకుగాను నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు ప్రజలు జూన్ 4న జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కౌంటింగ్ ముగిసిన అనంతరం ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కన్జక్షన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు రియాజ్ అహ్మద్, శ్రీనివాసులు,ఆర్ ఐ చంద్రశేఖర్, ఎస్ఐలు గోపి, గంగాధర్, అరుణ్ భాష , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి రూ.5లక్షలు విరాళం

చౌడేపల్లి, మే 26 (ఆంధ్రపత్రిక) : బోయకొండలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి దాత రూ 5లక్షలు విరాళంగా అందించారు. ఆదివారం ఈ మేరకు పరిపాలనా భవనంలో తిరుపతికి చెందిన బాలాజీ, ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఈవో చంద్రమౌళి లకు చెక్కును అందించారు. వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి, అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు. ధర్మకర్తల మండలి సభ్యుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

షర్మిలపై చింతామోహన్ చేసిన
వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెస్ బాబు

బంగారుపాళ్యం, మే 26 (ఆంధ్రపత్రిక) : రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలపై మాజీ ఎంపీ చింతామోహన్ చేసిన విమర్శ లు అర్థరహితమని పూతలపట్టు శాసనసభ్యు లు ఎమ్మెస్ బాబు స్పష్టం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో భూస్థాపితం అయిన కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకు రావడానికి కారణం షర్మిలమ్మ అని పేర్కొన్నారు. సీనియర్ నాయకుడని చెప్పుకునే చింతామోహన్ పార్టీ కోసం ఏమీ చేశారో ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. కొత్త వాళ్ళు రాకూడదనే ఉద్దేశంతో చింతా మోహన్ నియంతలా పని చేయడంతో గత పదేళ్లుగా రాష్ట్రంలో పార్టీకి మనుగడ లేకుండా పోయిందనీ ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ ఆశయాలను సాధించేందుకు షర్మిలమ్మ ప్రయత్నిస్తుంటే ఆమెను వెనక్కు లాగేందుకు చింతామోహన్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో షర్మిల డబ్బు తీసుకుని టికెట్ ఇచ్చారని ఆరోపించిన చింతా మోహన్ కాణిపాకం ఆలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నారా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఈ మీడియా గంగాధరనెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్, నాయకులు రవి,రాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి గిరిజన విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



శ్రీకాళహస్తి , మే 26 (ఆంధ్రపత్రిక) : శ్రీకాళహస్తి పట్టణం భరద్వాజ గిరిజన కాలనీలో ఉన్న 20 మంది అంగన్వాడి విద్యార్థులకు ఆదివారం సంఘ సేవకులు వై కోటేశ్వర బాబు విద్యా సామాగ్రిని అందజేసి తన సేవ గుణాన్ని మరోసారి చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పేదరికం నుండి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేది చదువు ఒక్కటేనని ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పేదరికంతో విద్యార్థులు చదువులకు దూరం కాకూడదని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. శ్రీకాళహస్తి మండలంలోని అన్ని గిరిజన దళిత కాలనీలోని 1 తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రిని పాఠశాల ప్రారంభోత్సవ నాటికి అందజేస్తానని తెలిపారు. సమాజసేవ తన లక్ష్యంగా నిస్వార్థంగా సేవలందిస్తున్న కోటేశ్వరబాబును పలువురు అభినందించారు.

ఆరణి శ్రీనివాసులకు ఏదైనా జరిగితే
భూమన కుటంబానిదే బాధ్యత
కాపు సంక్షేమ సేన నాయకులు అరిగల వేణుగోపాల్

శ్రీకాళహస్తి ,మే 26 (ఆంధ్రపత్రిక): తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు ఏదైనా జరిగితే ఎమ్మెల్యే భూమన కుంటుంభానిదే బాధ్యతని కాపు సంక్షేమ సేన శ్రీకాళహస్తి ఇంచార్జ్ అరిగిల వేణుగోపాల్ ఆదివారం ఆరోపించారు. తిరుపతి ప్రజలు ఆరణి శ్రీనివాసులకు పట్టం కట్టడం ఖాయమని తేలడంతో ఓర్వలేక కౌంటింగ్ సందర్భంగా గొడవలు చేసేందుకు భూమన కుటుంభం కుట్ర పన్నినట్లు తెలిసిందని ఆయన ఓ పత్రికా ప్రకటనలో విమర్శించారు. ప్రజల మనిషిగా చిత్తూరు లో గన్ మెన్ అవసరం లేకుండా తిరిగిన ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో పోలీసు భద్రత మధ్య తిరిగే పరిస్థితి తలెత్తడం వెనక భూమన కుటుంబం కుట్రలే కారణమని ఆయన అన్నారు. గ్రేటర్ రాయలసీమలో జనసేన తరుపున పోటీచేసిన ఏకైక బలిజ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు ఏదైనా జరిగితే భూమన కుటుంభం బలిజ సామాజిక వర్గం యొక్క సత్తా ఏంటో చూస్తుందని ఆయన హెచ్చరించారు.

బోయకొండపై తరగని భక్తుల రద్దీ

చౌడేపల్లి, మే 26 (ఆంధ్రపత్రిక) : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనసంద్రమైంది. వేసవి సెలవులు ముగియనున్న సందర్భంగా రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, ల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అమ్మవారి ఆలయ సముదాయంలో మంచినీటి వసతి కల్పించారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో గంగమ్మకు విశేషాభిషేకము, అలంకరణ గావించారు. సాయంత్రం వరకు క్యూ లైన్లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు రాజేష్, ఈవో చంద్రమౌళి, అధికార సిబ్బంది మౌలిక వసతులు కల్పించారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ

శ్రీకాళహస్తి ,మే 26 (ఆంధ్రపత్రిక) : శ్రీకాళహస్తిలోని బజారు వీది నందు ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రతి నెల నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆదివారం 149 వ నెల సేవా కార్యక్రమాన్ని హెల్పింగ్ హాండ్స్ అధినేత మునీర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్ బాబు పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్య అవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గరికిపాటి రమేష్ బాబు మాట్లాడుతూ గత 149 నెలలుగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా తాము ప్రతి నెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పనిచేసుకోలేని ప్రత్యేక ప్రతిభావంతులకు, ఏదైనా వ్యాపారం పెట్టించి, వారి కాళ్లపై వారు ఆధారపడే విధంగా కార్యాచరణ చేయాలని ఉద్దేశంతో ఉన్నామని, త్వరలోనే వాటిని కార్యాచరణ దాల్చి ప్రత్యేక ప్రతిభావంతులకు జీవనాధారం కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రత్యేక ప్రతిభావంతుడు మురళి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తనకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారని, తనకు ఎంతో చేతుగా ఉంటూ తన జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోవిళ్ల హరినాథ్ నాయుడు, బాబా ఫరీద్ పాల్గొన్నారు.

శివ శివా...
సీఆర్వోకు దారెటు...?

శ్రీకాళహస్తి, మే 26 (ఆంధ్రపత్రిక) : శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారు ఏదో ఘనకార్యం చేసినట్లుగా పరిపాలన భవనంలో ఉండిన సీఆర్వో ను (వసతి గదిలిచ్చే కార్యాలయం) షాపింగ్ కాంప్లెక్స్ లోకి మార్చారు. అయితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదు. సీఆర్వో అక్కడ ఉన్నట్లు ఎటువంటి సూచిక బోర్డులు లేవు. కొందరు వ్యాపారులు దారిని కూడా ఆక్రమించేశారు. ఎటు వెళ్ళాలో భక్తులకు తెలియడం లేదు. ఎన్ని అతిథి గృహాలున్నాయి. ఎన్ని గదులు ఉన్నాయి. ఒక్కో గదికి ఎంత ధర అనే వివరాలు తెలిపే బోర్డులు అసలు కనిపించవు. ఎన్ని గదులు ఖాళీగా ఉన్నాయి. అక్కడికి వెళ్లడానికి ఎటువంటి సౌకర్యం అందజేస్తున్నారు ఆ వివరాలు లేవు. సీఆర్వో లో సమాధానం చెప్పకుంటే, ఎక్కువ మొత్తం తీసుకుంటే... ఏదైనా సమస్య వస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలనే విషయాలు ఎక్కడా కనిపించడం లేదు. అసలు సీఆర్వో ను భక్తులకు కనిపించకుండా ఏర్పాటు చేశారు. ఏదైనా ఒక కార్యక్రమం తలపెడితే అందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. మొక్కుబడిగా చేయడం... అవగాహన లేకుండా అమలు చేయడం... భక్తుల ఇబ్బందులను పట్టించుకోక పోవడం అధికారులకు షరా మామూలుగా మారింది. అధికారులకు తెలియక పోయినా తగుదునమ్మా అంటూ వచ్చే నాయకులకు ఇవి కనిపించడం లేదా శివయ్యా.

ఫల సరుకులు పంపిణీ

గూడూరు 26 మే (ఆంధ్రపత్రిక) : గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో ఆదివారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం పొణకా మల్లికార్జున రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతలు సహకారంతో తమ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టమన్నారు. దాతల సేవలు మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 'ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రావు, టీచర్ మామదూరు రాధయ్య, ప్రభాకర్, రాము, శివకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని
పెంపొందించుకోవాలి

గూడూరు 26 మే (ఆంధ్రపత్రిక) : గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌నందు గున్నం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి నెల నాల్గవ ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గున్నం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన రెడ్డి కమ్యూనిటీ పేద కుటుంబా లకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. యువత సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, సనత్ కుమార్ రెడ్డి, ప్రజేందర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, కిషోర్ రెడ్డి, అనిల్ రెడ్డి, శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

మారెన్న మృతి పార్టీకి తీరని లోటు

పామిడి మే 26 (ఆంధ్రపత్రిక) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీనియర్ నాయకుడు బోయ పెద్ద మారే న. ఆరోగ్యం తో.ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న గుంతక ల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్ద ల్లుడు మంజునాథరెడ్డి ప్రజానాయకుడు కత్తిరిమల చెన్నకేశ వరెడ్డి సొంత కత్రిమల గ్రామం లో పెద్ద మారెన్న ఇంటి దగ్గరికి వెళ్లి పార్టీ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మంజునాథ రెడ్డి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ. ఎప్పటినుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ. జగన్ మోహన్ రెడ్డి.పార్టీ స్థాపించిన వెంటనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇలాంటి కార్యకర్త మృతి చెందడం పార్టీకి తీరనిలోటు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి.పార్టీ సీనియర్ నాయకుడు రమణారెడ్డి. సుధాకర్. చిన్న రెడ్డి నల్లన్న. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జూపాడు బంగ్లా, తాటిపాడు
గ్రామాల్లో పోలీసుల కవాతు

నందికొట్కూర్ మే 26 (ఆంధ్రపత్రిక) : నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరా రెడ్డి ఆదేశాల మేరకు, ఆత్మకూర్ డిఎస్పి శ్రీనివాసరావు గారి సూచనలతో నందికొట్కూర్ నియోజకవర్గంలోని, జూపాడు బంగ్లా, మరియు తాటిపాడు గ్రామాలలో నందికొట్కూర్ రూరల్ సీఐ విజయభాస్కర్, టౌన్ సీఐ ప్రకాష్ కుమార్, ఆధ్వర్యంలో 25 మంది స్థానిక మరియు వారి సిబ్బందితో పోలీస్ కవత్ నిర్వహించారు, ఈ సందర్భంగా నందికొట్కూరు టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి అల్లరిలో జరగకుండా ఉన్నందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు, గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని, జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందన్నారు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని వారికి కౌన్సెలింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఎన్నికల్లో గెలిచినవారు ఇలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవన్నారు,, ప్రజలకు అండగా ఉండి భరోసా కల్పించేందుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఎవరైనా శాంతి భద్రతలకు విగతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు సిఐ విజయభాస్కర్ హెచ్చరించారు అనంతరం ప్రజలందరితో సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు, ఇచ్చారు,ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ ప్రకాష్ కుమార్, జూపాడు బంగ్లా ఎస్సై లక్ష్మీనారాయణ, ముచ్చుమర్రి ఎస్సై జయ శేఖర్, మిడ్తూర్ ఎస్సై జగన్మోహన్, బ్రాహ్మణ కొట్టుకూరు ఎస్సై నాగార్జున, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

బెల్ట్ షాపులు నిర్వహించం..
గ్రామ పెద్దలు అమ్మవారి ఎదుట ప్రమాణం..

సోమల మే 26 (ఆంధ్రపత్రిక) : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సోమల మండలం ఇరికిపెంట పంచా యతీ వడ్డిపల్లి గ్రామంలో బెల్టు షాపు అమ్మకాలు ఎక్కువయ్యాయని వాటిని అరికట్టేందుకు గ్రామస్తులంతా ఒకటై స్థానిక ద్రౌపదీ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని గ్రామంలో ఎవ్వరు బెల్ట్ షాపులు నిర్వహించరాదని మద్యం అమ్మ కూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని 11 మంది గ్రామ పెద్దలుగా ప్రమాణం చేశారు. అంతేకాకుండా గ్రామంలో ఎవ్వరు గొడవలు పడరాదని పడిన పెద్దమనుషుల సమక్షంలో న్యాయమైన నిష్పక్షపాతమైన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని మహిళలు పిల్లలు పెద్దలు దాదాపు 600 మంది చేరారు.

ఉన్నత పాఠశాలలో
పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చౌడేపల్లి,మే26(ఆంధ్రపత్రిక): స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల (2002-03)అపూర్వ సమ్మేళనం జరిగింది. 20 ఏళ్ల క్రితం చదువుకున్న పాఠశాలలో అందరూ కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తొలుత చదువు నేర్పిన గురు వులను ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి పాఠశాల అభివృద్ధికి ప్రణాళికలు వేసు కున్నారు. అనంతరం అందరూ కలిసి సహపం తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వపు విద్యార్థులు(2002-03) పాల్గొన్నారు.

జెట్టిపాలెంలో ఘనంగా ప్రారంభమైన
శ్రీ పైడి మారమ్మ జాతర మహెూత్సవాలు

మొగల్తూరు.మే 26 (ఆంధ్రపత్రిక):పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామం జెట్టిపాలెంలో శ్రీ పైడి మారమ్మ అమ్మవారి జాతర మహెూత్సవములు ఆది వారం ఉదయం అమ్మవారి ఆలయం నందు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం సాయంత్రం కమిటీ సభ్యు లు ఆధ్వర్యంలో గండర దీపారాధన కార్యక్రమం అత్యంత వైభవముగా కమిటీ సభ్యులు నిర్వహించారు. గ్రామం నలు మూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో గండర దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సొంత నిధులు వెచ్చించి
వైభవంగా లక్ష్మీ గణపతి హెూమం

- ప్రధాన అర్చకులు లక్ష్మణరావు

రావికమతం.మే 26 (ఆంధ్రపత్రిక):మండలంలో టి.అర్జాపురం గ్రామంలో ఆదివారం భక్తిశ్రద్ధల తో లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. గ్రామంలో బాల వరసిద్ధి వినాయక ఆలయంలో అర్చకులు గుంటూరు లక్ష్మణరావు ఆధ్వర్యంలో సంకటహర చతుర్థి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హెూమం అనంతరం వరసిద్ధి వినాయకునికి, లక్ష గరిక, పూలతో అర్చన జరిగింది. రానున్న ఖరీఫ్ సీజన్లో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు విరివిగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో మెలగాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించమని అర్చకులు తెలిపారు. ప్రతి నెలసంకష్టహర చతుర్థి నాడు ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుతున్నామని భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

జనసేన అభ్యర్థులు గెలుపు కోరుతూ
సంజీవరావు పూజలు

నరసాపురం, మొగల్తూరు మే 26 (ఆంధ్రపత్రిక):మే 13న జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎలక్షన్లో జనసేన తరపున పోటీచేసిన 21 అసెంబ్లీ,2 పార్లమెంట్ అభ్యర్థులు గెలవాలని ఎల్ బి చర్ల జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కటకం శెట్టి సంజీవరావు పూజలు చేయించారు. నరసాపురం మండలం ఎల్బి చర్ల గ్రామానికి చెందిన జనసైనికుడు సంజీవ రావు తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో పూజలో పవన్ కళ్యాణ్, నాయకర్ చిత్రపటాలతో కూర్చుని, ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీన విడుదల అయ్యే ఫలితాల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్, నరసాపురంలో బొమ్మిడి నాయకర్ ఇద్దరూ కూడా భారీ మెజారిటీతో గెలవాలని, ఆంధ్రప్రదేశ్లో ఏర్పడబోయే కూటమి ప్రభుత్వం తో రాష్ట్రం అన్ని రంగాల్లోను అభివృద్ధి చెందాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నవరం వీరవెంకటసత్యనారాయణ స్వామి ఆలయంలో పూజలు చేయించడం జరిగిందని సంజీవరావు తెలిపారు.

బండి ముత్యాలమ్మను దర్శించుకున్న
మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్

నరసాపురం/మొగల్తూరు మే 26 (ఆంధ్రపత్రిక):బండి ముత్యాలమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచే భక్తులందరికీ మంచి జరగాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్ అన్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో భక్తులందరూ బండి ముత్యాలమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న ప్రతివారికి మంచి జరిగి మహిమగల అమ్మవారిగా ముత్యాలమ్మ వారికి ప్రఖ్యాతలుపెరుగుతున్నాయన్నారు. ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి జరిగే బండి ముత్యాలమ్మ జాతర అత్యంత వైభవముగా కనులు పండుగ నెలరోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఆయన వెంట సతీమణి చేన్నంశెట్టి మౌనిక, యల్లమండి విగ్నేశ్వర రావు-లక్ష్మి, సహస్ర శ్రీ, ఆర్య వర్ధన్, తదితరులు ఉన్నారు.

సీస పద్యానికి
స్వర్ణ కంకణ సత్కారం

ఏలూరు,మే 26 (ఆంధ్రపత్రిక): శ్రీశ్రీ కళావేదిక ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సంస్థ, ఆధ్వర్యంలో ఏలూరులోని వైహెచ్యంఏ హాలు వేదికగా' సీస పద్య వైభవం' పుస్తక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, ఆటా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు, కళావేదిక ఏలూరు శాఖాధ్యక్షులు శ్రీహరి కోటి, జాతీయ కార్యదర్శి మరియూ ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షులు టి.పార్థసారథి బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ పుస్తకంలో సీస పద్యాలను, అనుబంధ తేటగీతి పద్యాలను రచించిన విశాఖ నగరానికి సంబంధించిన విద్యావేత్త, రచయిత్రి, కవయిత్రి డాక్టర్ దేవులపల్లి పద్మజ 'మహిళ 'అనే అంశంపై రచించారు. పుస్తకంలో పద్యాలనందించిన కవులు వారి రచనలను స్వీయగానం చేసారు. పద్యగ్రంథ రూపకల్పనలో కమిటీ తీసుకున్న శ్రమను పద్మజ తన ప్రసంగంలో అభినందించారు. ఆ సందర్భంగా డాక్టర్ పద్మజ జరిగిన సభలో నాటి మహారాజుల సాహితీ వైభవం తలపించేలా అత్యద్భుతంగా రచయిత్రిని స్వర్ణ కంకణ సత్కారంతో గౌరవించారు. ఎన్నో అవార్డులు పురస్కారాలు అందుకున్న తాను ఈ విధమైన సన్మానం గ్రహించడం చాలా సంతోషంగా ఉందని మధురస్మృతిగా ఉండిపోతుందని కవయిత్రి ఆనందం వ్యక్తం చేస్తూ సంస్థ కు ధన్యవాదాలు తెలియజేసారు. బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేసారు.

హనుమాన్ జయంతి
ఉత్సవములు ప్రారంభం

ఆగిరిపల్లి, మే 26 (ఆంధ్రపత్రిక):ఆగిరిపల్లి.కృష్ణ పశ్చిమగోదావరి జిల్లాల సరిహద్దు ప్రాంతమైన హనుమాన్ జంక్షన్ కూడలిలో నూజివీడు జమీందారు ఎంఆర్ అప్పారావు తండ్రి మేక వెంకటాద్రి అప్పారావు బహదూర్ వారిచే 1938వ సంవత్సరంలో అభయాం జనేయ స్వామివారి "పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కు చెందిన దంతినీడి సన్యాసి లింగం నాయుడు" వారిచే తయారు సిమెంట్ విగ్రహమును ప్రతిష్ఠించారు. పూర్వం ఈ ప్రాంతాన్ని బావులపాడు జంక్షన్, అప్పన వీడు జంక్షన్, ఏపూరు జంక్షన్ అని పిలిచేవారు క్రమేపి అభయాంజనేయ స్వామి దేవాలయం దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజలకు కొంగుబంగారంగా ఇష్టదేవంగా కొలుస్తున్నారు. హనుమాన్ జంక్షన్ నడి బొడ్డున నాలుగు కోడలి సెంటర్లో ఈ స్వామి వారు కొలువై ఉండటంవల్ల అనేక రహదారి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉందని పెద్దలు చెబుతారు. హనుమాన్ జంక్షన్లో ఏ ఇంట్లో శుభకార్యం జరిగిన ముందు స్వామివారిని దర్శించుకోవడం ఎక్కడ ఆనవాయితీగా ఉంది అంతేకాకుండా రహదారి మీద వచ్చు వెళ్ళు వాహనాలు తప్పనిసరిగా ఆపి స్వామివా రిని దర్శించుకుని వెళుతుంటారు. 1993 సంవత్సరంలో దేవాదా య ధర్మాదాయ శాఖ ఈ ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నారు అప్పట్లో స్వల్ప ఆదాయంగా ఉన్న ఈ దేవాలయం నేడు 52 లక్షల రూపాయలకి చేరుకుంది. 1985లో హనుమాన్ జంక్షన్ చెందిన కనుమూరి సూర్యనారాయణ రాజు అభయాంజనేయ విగ్రహాన్ని నల్లరాతితో మరల నిర్మించారని చెబుతూ ఉంటారు ప్రతి సంవత్స రం మే నెలలో ఆరు రోజులపాటు అత్యంత వైభవోపేతంగా ఉత్సవములు జరుగుతుంటాయని, విద్యుత్ దీపాల అలంకరణ, ఎల్ఈడి కాంతులతో పందిరి అలంకరణలు, ఎల్ఈడి కాంతులతో దేవతామూర్తుల భారీ కటౌట్లతో ఏర్పాటుతో దేవాలయం కన్నుల పండుగ ఉంది. ఈ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి వస్తారని వినికిడి. ఈనెల 27వ తేదీ (సోమవారం) నుండి జూన్ 1 వరకు (శనివారం) జయంతి ఉత్సవములు వైభవోపేతంగా జరుగుతాయని, స్వామివారికి వేకువ ఝామునే సుప్రభాత సేవ, అర్చన, దాతల గోత్రనామాలతో ప్రభాత సేవ, గులాబీ దళాలతో, మల్లెలతో, చామంతులతో, లిల్లీ పూలతో పూజా కార్యక్రమాలు ఉంటాయని ఈనెల 31 నా శాంతి హెూమం స్వామి వారికి సింధూర అర్చన, జూన్ 1న స్వామివారికి పంచామృత అభిషేకము, పూజా కార్యక్ర మంలు,అనంతరం హనుమాన్ జంక్షన్ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్న ప్రసాద వితరణ జరుగుననీ ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు నెరుసు భూషణం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకను సకల లాంఛనాలతో వైభవ్వేతంగా ఉత్సవాలను నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా సకల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ప్రకాశం ప్లేస్మెంట్స్ ప్రభంజనం

బి డా..కె.విజయ శ్రీనివాస్

కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సంక్షోభం నెలకొన్న ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్లేస్మెంట్స్ లో అప్రతి హత విజయం వైపు బాటలు వేస్తోంది. ఈ సంవత్సరం ఫైనల్ ఇయర్ విద్యార్థులు చివరి సెమిస్టర్ పరీక్షలు పూర్తి కాకముందే 400 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగాలు సాధించారని టెక్నికల్ డైరెక్టర్ డా.ఎ కె.విజయ్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీ ఆదాని గ్రూపులో సైతం తమ విద్యార్థులు కాలూనడం "ప్రకాశం" ఇంజనీరింగ్ కాలేజీ సత్తాకు నిదర్శనమన్నారు. వార్షిక వేతనం 3 లక్షలకు పైగా వేతనంతో ఎంపికైన వారు 50 శాతం పైగా ఉన్నారన్నారు. విప్రో, ఆదానీ తదితర ప్రముఖ కంపెనీలకు ఎంపికయ్యేందుకు అవసరమైన శిక్షణ మూడో సంవత్సరంలోనే ప్రారంభిస్తున్నామని డా.ఎ విజయ్ వెల్లడించారు. బెంగుళూరు కేంద్రంగా ఉన్న ఆల్ సెక్ టెక్నాలజీ ఇటీవల జరిపిన ఇంటర్వ్యూ ఫలితాలను శుక్ర-శనివారాలలో మెయిల్స్ ద్వారా పంపిందని, ఇందులో 50కి 33 మంది రూ 2 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక కావడం హర్షదాయకమన్నారు.

సివిల్- మెకానికల్ విద్యార్థుల ప్రభంజనం

సమాజంలో చిన్న చూపుగా ఉన్న సివిల్, మెకానికల్ బ్రాంచ్ విద్యార్థులు 80 శాతం పైగా ఉద్యోగాలకు ఎంపిక కావడం తమకు ఎంతో గర్వకారణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హుండాయ్ కంపెనీకి 20 మంది మెకానికల్ విద్యార్థులు ఎంపిక కావడం ఆ బ్రాంచ్ విద్యార్థులు సాధించిన ఒక రికార్డుగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అలాగే సివిల్ విద్యార్థులు ఆదానికీ ఎంపికై చరిత్ర సృష్టించారని, వీరికి లక్షా పది వేల రూపాయల విలువ చేసే శిక్షణ ఉచితంగా ఇస్తారన్నారు. ఈ శిక్షణ సర్టిఫికెట్ కు గ్లోబల్ స్థాయి విలువ ఉంటుందని ఆయన తెలిపారు.

సింహ వాహనంపై ఊరేగిన మలయప్ప స్వామి

సదుం,మే 26 (ఆంధ్రపత్రిక):చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండల పరిధిలోని బూరగమంద గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా అదివారం రాత్రి స్వామివారికి అశ్వవాహన సేవ నిర్వహించారు. శనివారం రాత్రి స్వామివారికి సింహ వాహన సేవ నిర్వహించారు. వాహనంపై వుంచి మలయప్ప స్వామి వైభవంగా గ్రామంలో ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం తిరుచి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ,టెంపుల్ ఇన్స్పెక్టర్ రాజేష్, ,మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేరుపాలెంలో ఘనంగా ముగిసిన
ముత్యాలమ్మ వారి జాతర

నరసాపురం/మొగల్తూరు.మే 26(ఆంధ్రపత్రిక):పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామం కటికల వారి మేరకు నందు వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు ఆదివారం రాత్రి జాతర ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఆదివారం ఉదయం నుండి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని వేలాది మంది భక్తులు క్యూలో నిలబడి భక్తిశ్రద్ధలతో దర్శించుకు న్నారు. జాతర ముగింపు సందర్భముగా ఈనెల 29వ తేదీ బుధవారం ఆలయ ఆవరణలో భారీ అన్న సందర్భంగా కార్యక్రమం కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

31 నుంచి హనుమజ్జయంతి వేడుకలు

గుంటూరు : మే 26 (ఆంధ్రపత్రిక) : స్థానిక శ్రీనివాసరావుతోటలో వేంచేసియున్న శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థాన 50 వ వార్షిక బ్రహ్మోత్సవాలు, హనుమజ్జయంతి వేడుకలు ఈ నెల 31 నుంచి జూన్ 5 వ తారీఖు వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదక్షులు సుబ్రహ్మణ్యం, తోట వెంకటేశ్వర్లు తెలిపారం. ఈ మేరకు ఆదివారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పుప్పాల నాగయ్య, నారదాసు కోటేశ్వరరావు, కేశవదాసు, శానం కనకలక్ష్మిలు హనుమజ్జయంతి గోడప్రతులను విడుదల చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా 31 న ఉదయం అంకురార్పణ, గణపతి పూజ, పంచామృతాభిషేకం, విష్వక్సేనపూజ, జూన్ ఒకటిన శ్రీ సువర్చల సమేత శ్రీ వీరాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం, సహస్ర నామావళితో ఆకు పూజ, 2 న పంచసూక్త సహిత మన్యు సూక్త హవనము, 3న లక్ష పుష్పార్చన, నగర పురవీధుల్లో రథోత్సవం, 4 న స్వామివారికి ప్రత్యేక సింధూర పూజ,

5 న ఆకుపూజ, వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. అత్యంత వైభవోపేతంగా జరగనున్న ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు అమరావతి సుబ్బారావు, పత్తి ఏడుకొండలు, జిడుగు బలరామ స్వామి, రాసంశెట్టి బుజ్జి, సిద్ధాంతి శంకరరావు, పోతినేని నరసింహారావు, గంటా కోటేశ్వరరావు, జక్కా శివన్నారాయణ, ఆళ్ళ హరి , పాలకాయల శివలు తెలిపారు.

శ్రీ వీరమ్మ తల్లి సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల రాము

గూడూరు 26 మే (ఆంధ్రపత్రిక) : గూడూరు మండలం శారదాయ పేట గ్రామం శ్రీ వీరమ్మ తల్లి సంబరాల సందర్భంగా వీరమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న పెడన నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము). ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయ కులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి వర్గాల వారికి

డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ఒక వరం

పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

విజయవాడ, మే 26 (ఆంధ్రపత్రిక) : పటమట లోని యాదవుల బజార్ లో కల పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించినట్లు హాస్పిటల్ అడ్వైజర్, మెడికల్ కౌన్సిల్ అఫ్ ఇండియా మాజీ మెంబెర్ డా. సి.ఎల్. వెంకట రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆదివారం నాడు పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ సేవలు ను ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ ఐ. పి. ఎస్. బి. వి . రమణ కుమార్, మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి. ఉదయలక్ష్మి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కావించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల వారికి డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ఒక వరం అని ప్రశంసించారు. నేటి నుండి పేద ప్రజలకు డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలు ఉచితంగా లభిస్తాయని, స్వతహాగా డా. పి.వి.ఆర్. చౌదరి హాస్పిటల్ ప్రారంభం నుండి అందరికి అందుబాటులో వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో పేదవారి కొరకు తక్కువ వ్యయం తో వైద్యసేవలు అందిస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా లభ్యమయ్యే సేవలన్నీ ఇక నుండి ఉచితంగా పి.వి.ఆర్. లో ప్రారంభిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.ఆర్. చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్

సైన్సెస్ చైర్మన్ తట్టి అర్జున రావు మరో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ కు సంబంధించి ఎటువంటి నర్సింగ్ కేర్ సేవలను అందిస్తానని, సేవాతత్పరత కలిగిన డా. పి.వి.ఆర్. చౌదరి మంచి విజన్ కలిగిన డాక్టర్ అని అభినందించారు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలో వైద్యసేవలు అందిస్తున్న డా. పి.వి.ఆర్. చౌదరి అత్యాధునిక హాస్పిటల్ ప్రారంభించి, పేదలకు మంచి వైద్యం అందించటం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సి. ఇ. ఓ, ప్రముఖ న్యూరో సర్జన్ డా. పువ్వాడ రామకృష్ణ ఆహ్వానితులకు స్వాగతం పలికారు. పి.వి.ఆర్. హాస్పిటల్ లో డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ప్రారంభ కార్యక్రమములో పలువురు రాజకీయ నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు.

నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో పాల్గొన్న ఉప్పాల రాము

మచిలీపట్నం 26 మే (ఆంధ్రపత్రిక) : మచిలీపట్నం చందమామ బాబు కృష్ణ భార్గవి దంపతులకు కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో పాల్గొని చి,,కృష్ణప్రియని ఆశీర్వదిం చిన పెడన నియోజకవర్గ శాసనసభ ఉప్పాల రమేష్(రాము) ఈ కార్యక్రమంలో పెడన నియోజ కవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నవాళ్లపైనే ప్రతాపం

ఫుడ్, పానీయాలకు సంబంధించిన పెద్ద పరిశ్రమలపై కన్నెత్తి చూడని అధికారులు...

నిబంధనలు పాటించని బేవరేజ్ కంపెనీలు... కానరాని చర్యలు...

రూల్స్‌కి వ్యతిరేకంగా గ్రౌండ్ వాటర్‌నీ తవ్వేస్తున్న డిస్టిలరీ పరిశ్రమలు...

గోదారి చెంతనే జలధారకు కన్నమేస్తుంటే.... సోద్యం చూస్తున్న గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్,

రాజమహేంద్రవరం.మే 26 (ఆంధ్రపత్రిక): ఏనుగులు తరలిపోతున్నా పట్టించుకోని అధికారులు...పోయిన గుండిసూది కోసం కమిషన్ వేసిన చందంగా తయారయింది ప్రభుత్వ అధికారులు తీరుతెన్నులు...... చిన్నపాటి సందులో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్స్ పై తనిఖీలు చేస్తున్న సంబంధిత ప్రభుత్వ అధికారులు మాత్రం సర్వారాయ షుగర్స్, కోకో కోలా, ఆర్టోస్ వంటి బేవరేజ్ పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నా ఒక్కసారైన తని౦ఈలచేఇసన దాఖలాలు లేవనే చెప్పాలి. ఒకవేళ తనిఖీలు నిర్వహించిన సంస్థకు, సంబంధిత తనిఖీ అధికారులు తప్ప బయట ప్రపంచానికి తెలిసే పరిస్థితులు లేకుండా పోతాయి. ఉదాహరణకు వేమగిరి వద్ద ఉన్న శ్రీసర్వారాయ షుగర్స్ బాటిలింగ్ యూనిట్‌లో నిబంధనలకు మించి బోర్లు తవ్వకాలు చేపట్టినట్లు తెలుస్తుంది. అయితే వాస్తవంగా ఎన్ని బోర్లకు అనుమతి ఉంది, అనుమతి లేకుండా ఎన్ని బోర్లను తవ్వి జలసిరికి కన్నమేస్తున్నారనే విషయాన్ని అధికారులు కూడా చెప్పే పరిస్తితుల్లో లేరంటే అధికారులు పర్యవేక్షణ, తనిఖీలు ఏ స్థాయిలో ఉన్నాయో స్పష్టమౌతుంది. సర్వారాయ షుగర్స్, ఆర్టోజ్ వంటి బేవరీస్ కంపెనీల్లో ఎన్ని బోర్లకు అనుమతి ఉంది అనే విషయాన్ని సంబంధిత అధికారులను వివరణ కోరగా నీళ్లు నమలడం తప్ప సమాధానం ఇచ్చేందుకు మాత్రం ససేమిరా అంటున్నారు. ఇదే మాదిరిగా రోడ్డుమీద తోపుడు బండి పై నిర్వహించే చిరు వ్యాపారాల తూనికరాళ్లను, వీధుల్లో కూరగాయలు విక్రయించే చిన్నపాటి వ్యాపారుల పై కొరడా ఝులుపించే అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడిచే పెద్ద (భారీ) పరిశ్రమలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌పై కన్నెత్తి చూడకపోవడంపై అధికారుల వ్యవహార శైలి పై సర్వత్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వీటన్నింటికి అద్దంపడుతున్నాయి శనివారం తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీలు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారిక కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమల నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు న్నట్లు రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బా రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమలను నిర్వహిస్తే సంబంధిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సుబ్బారెడ్డి అన్నారు. అయితే ఇదే సమయంలో పెద్ద పరిశ్రమలపై వివిధ శాఖల అధికారులు నిర్వహించే తనిఖీలను ప్రజలకు ఎందుకు తెలియజేరనే ప్రశ్న తలెత్తుతుంది. అలాగే ఇతరు శాఖలైన ఫుడ్ ఇనస్పెక్టర్లు, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్, ఔషధ తనిఖీ అధికారుల పనితీరూ అంతంత మాత్రంగానే ఉందనేఆరోపణ వినిపిస్తున్నాయి.

బోటిలింగ్ యూనిట్స్‌పై చర్యలు శూన్యం:

గోదావరిలో ప్రవహించే నీటిలో కొంత భాగాన్ని సాగునీటికి, మరికొంత భాగాన్ని పరిశ్రమలకు ఇంకొంత గ్రామాల్లో చెరువులు నింపేందుకు, పశువులు తాగేందుకు వినియోగిస్తారు. అయితే గోదావరిలో నీటి లభ్యతలేనప్పుడు గోదావరి నుండి పరిశ్రమలకు వినియోగించే నీటికి కొరత ఏర్పడే అవకాసం ఉంటుంది. అయితే ఇలాంటి సమయంలోనే పరిశ్రమల్లో నీటి బోర్లను తవ్వుతారు. అయితే ఇతర పరిశ్రమలకంటే మనంతాగే డ్రింగ్స్‌లను తయారుచేసే కోకో కోలా, ఆర్టోస్ వంటి బ్రేవరేజ్ పరిశ్రమల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీంతో అటువంటి పరిశ్రమల్లో బోర్లను ఎక్కువగా తవ్వడం పరిపాటి. అయితే బోర్లను కూడా ప్రభుత్వ అనుమతితోనే నిబంధనలకు అనుగుణంగానే తవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే విశాఖపట్నం, సత్తుపల్లి వంటి ప్రాంతాల్లో నీటి లభ్యత (భూమిలో జలసిరి) పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆ రెండు చోట్ల బ్రేవరేజ్ కంపెనీలను మూసివేశారు. అయితే ఇదే దారిలో తూర్పు, కోనసీమ జిల్లా పరిధిలో ఉన్న సర్వారాయ షుగర్స్ (కోకోకోలా), ఆర్టోస్ కంపెనీలు నీటికొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలుస్తుంది. ఈ కారణం చేతనే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న అనేక బ్రేవరేజ్ పరిశ్రమల్లో నిబంధనలకు విరుద్ధంగా బోర్లు తవ్వి జలసిరికి కన్నమేస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి భూమి పొరల్లో ఉన్న గంగమ్మను పట్టుకోవాలంటే 100 నుంచి 200 అడుగుల లోతులో బోరు వేస్తే సరిపోతుంది, కానీ పాతాళ గంగను పట్టుకోవాలంటే దాదాపు 1000 నుంచి 2000 అడుగుల లోతులో పట్టుకోవాలి. కాని ఇప్పుడున్న బ్రేవరేజ్ కంపెనీలు పాతాళగంగను కూడా తోడేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా రాత్రి, పగలు తేడా లేకుండా అనేక బోర్లువేసి నీటిని తోడేస్తున్నారనే ఆరోపణ ఉన్నాయి. ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోతుంటే మూడు షిఫ్టుల్లో లక్షల లీటర్ల నీటిని సదరు పరిశ్రమలు లాగేస్తుంటే తనిఖీలు చేయాల్సిన గ్రౌండ్‌వాటర్ డిపార్టుమెంట్ కూ ఉదాశీనంగా వ్యవహరిస్తుందనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం గోదావరిలో నీటి లభ్యత లేని కారణంగా గోదావరి డెల్టా ప్రాంతంలో కొన్ని శివారు ప్రాంతం నీటి సరపరా లేక లక్షలాది ఎకరాలు పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆదేవన వ్యక్తం చేస్తున్నారు. డెల్టా శివారు ప్రాంతం టై ల్యాండ్‌లో గోదావరి నీరు లేకపోవడం, బోర్లు వేసినా నీటి జాడ రైతులకు కనిపించని ఇలాంటి తరుణంలో సర్వారాయ షుగర్స్, ఆర్టోస్ వంటి కంపెనీలు

అత్యాధునికమైన మోటార్లతో నిబంధనలకు విరుద్ధంగా నీటిని తోడేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటి పైన కూడా అధికారులు ప్రజలకు తెలియజేయాల్సి ఉంది.

అన్ని పరిశ్రమలు వేరు.... ఫుడ్, పానీయాలకు సంబంధించిన పరిశ్రమల తీరు వేరు:

పరిశ్రమలు వేరు....అన్న, పానీయాలు (ఫుడ్, బేవరేజ్) పరిశ్రమలు వేరు...ఇతర పరిశ్రమలకు విభిన్నంగా ఫుడ్, బేరేజ్‌కి నిబంధనలు ఉంటాయి. ఈ పరిశ్రమలకు ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ తప్పనిసరి. అంటే ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా అనుమతులు ఉండాలి. ఎందుకంటే ఎఫ్ఎస్ఎస్ఎఐ అథారిటీ అనేది ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే ప్రభుత్వ అథారిటీ ఫుడ్ లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ భారతదేశంలో ఆహార వ్యాపారం చేయడానికి అనుమతించబడుతుంది. అందుకే భారతదేశంలో ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్‌కి ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్సు తప్పనిసరి. ఫుడ్ లైసెన్స్ నిబంధనల ప్రకారం చిన్న టీ స్టాల్ హోల్డర్ కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్‌ని కలిగి ఉండాలి. అందుకే ఫాస్‌కోస్ ఫాసియా లైసెన్స్ కింద కంపెనీ వార్షిక టర్నోవర్, రోజుకు ఉత్పత్తి, సామర్థ్యం, వ్యాపారం యొక్క స్వభావం మొదలైన వాటిపై ఆధారపడి మూడు రకాల లైసెన్స్‌లు ఉంటాయి. అందుకే మనం తాగే డ్రింగ్ బాటిల్‌పైనా, తినే ఆహారం ప్యాకెట్స్‌పైనా 14 అంకెల ఎఫ్ఎస్ఎస్ఎఐ నంబరు కేటాయించబడిన కోడ్‌ని వేయడంతో పాటు ఆయా పరిశ్రమల వద్ద కూడా బోర్డుపై ఏర్పాటుచేయాలి. పరిశ్రమలకు సరఫరా చేసే నీటి సరఫరాకుకూడా కొన్ని లెక్కలుంటాయి. వీటిని కూడా సదరు కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఉదాహరణకు వేమగిరి, కేశవరంలోగల సర్వారాయ షుగర్స్ సంబంధించిన కోకో కోలా ఫాక్టరీకి ప్రతీ రోజూ రాజమండ్రి గోదావరి నుండి కొంత మొత్తంలో నీటిని ఇరిగేషన్ శాఖ సరఫరా చేస్తుంటుంది. ఏఏ పరిశ్రమకు ఎంత నీటిని సరఫరా చేస్తుందనే విషయం నీటిపారుదలశాఖ లో ఉంటుంది. అలాగే గోదావరి నీటి లెక్కలతో పాటు బేవరేజ్ కంపెనీల్లో అనుమతి పొందిన బోర్ల నుండి కూడా ఎంత నీటిని వినియోగించుకున్నారో అన్న గణాంకాలను గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే అనుమతికి మించి బోర్లు బేవరీజ్ కంపెనీల్లో ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే విషయాన్ని అంటే ఏఏ బేవరేజ్ కంపెనీల్లో ఎంతెంత నీటి వినియోగం జరుగుతుంది అనే విషయంపై వివరణ కోరగా వివరాలు ఇచ్చేందుకు కూడా అధికారులు జాప్యం వహిస్తున్నారంటే అధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో స్పష్టమౌతుంది.

ప్రతిభకు పేదరికం అడ్డుకుంటూరు

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాలికల ఉచిత హాస్టల్‌కు నిత్యావసర వస్తువులు పంపిణీ

మచిలీపట్నం మే 26 (ఆంధ్రపత్రిక) : ప్రతిభకు పేదరికం అడ్డుకాదనిలేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్స్ పాల్ తలశిల దామోదర్ అన్నారు.ఆదివారం పరాసుపేట సెంటర్ లో ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ బాలికల ఉచిత హాస్టల్ లో ని విద్యార్థులకు చలమలశెట్టి బాలాజీ రూ 10 వేలు విలువ గల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు, మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాయికృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అడపాల నరసింహరాజు విద్యార్థులకు బియ్యం మామిడి పళ్ళు, ముంజెలు,పనస తొనలు అందచేశారు సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ముదిగొండ శాస్త్రి,సేవా సంస్థ ప్రతినిధులు కాపవరపు చంద్రశేఖర్ పివి ఫణికుమార్,చిట్టూరి మురళీకృష్ణ,కళ్యాణి, భార్గవ్ తదితరులు ప్రసంగించారు.

కస్టమర్ల ఫండ్ వేల్యూ ఆధారిత చెల్లింపుల విధానంలో

ఐసీఐసీఐ ప్రు యులిప్

విజయవాడ, మే 26 (ఆంధ్రపత్రిక) : డిస్ట్రిబ్యూటర్లకు వారి కస్టమర్ల ఫండ్ వేల్యూ ఆధారంగా చెల్లింపులు జరిపే విధానంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తమ తొలి యూనిట్ లింక్డ్ ప్రోడక్ట్ అయిన ఐసీఐసీఐ ప్రూ ప్లాటినంను ఆవిష్కరించింది. ఈ విధానంలో డిస్ట్రిబ్యూటర్లకు వారి కస్టమర్ల అసెట్స్‌ను బట్టి కమీషన్లు చెల్లించబడతాయి. పాలసీ వ్యవధి ఆసాంతం పెట్టుబడులను కొనసాగించే విధంగా కస్టమర్లను ప్రోత్సహించేలా డిస్ట్రిబ్యూటర్లకు ఈ విశిష్టమైన ఉత్పత్తి ప్రోత్సాహకాలు అందిస్తుంది. అలాగే దీర్ఘకాలంలో సంపదను పెంచుకునేందుకు వ్యయాలు, పన్నులపరంగా ఇది కస్టమర్లకు అనువైన మార్గంగా ఉంటుంది. ఎటువంటి వ్యయాలు లేదా పన్నులపరమైన భారాలు లేకుండా కస్టమర్లు వివిధ అసెట్ క్లాస్‌లకు ఉచితంగా ఎన్నిసార్లయినా మారే సౌలభ్యాన్ని ఐసీఐసీఐ ప్రూ ప్లాటినం అందిస్తోంది. ఈ ప్రోడక్ట్ కింద కస్టమర్లు 21 ఫండ్స్ నుంచి దేన్నయినా ఎంచుకోవచ్చు. వీటిలో ఈక్విటీకి సంబంధించి 13, డెట్, బ్యాలెన్స్‌డ్ కేటగిరీల్లో చెరి నాలుగు ఫండ్స్ ఉన్నాయి. అలాగే నాలుగు పోర్ట్‌ఫోలియో వ్యూహాల ఆప్షన్లు ఉన్నాయి.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో అక్రమ వెండిని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

విజయవాడ, మే 26 (ఆంధ్రపత్రిక) : విజయవాడ రైల్వేస్టేషన్లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఎటువంటి బిల్లులు లేకుండా సిల్వర్ (వెండి), నగదు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు జిఆర్పి సిఐ పి.శ్రీనివాస్, ఆర్.పి.ఎఫ్ సీఐ ఫతే అలీ బేగ్ తెలిపారు. రైల్వే డి ఎస్ పి.బి.వి.ఎన్. నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రైల్వేస్టేషన్లలో జిఆర్పి,ఆర్. పి .ఎఫ్ సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా జి.ఆర్. పి. ఎస్ఐ ఖాదర్ హుస్సేన్, ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్లాల్ నాయక్ నేతృత్వంలో ప్రత్యేక టీం రైల్వేస్టేషన్లో తనిఖీలు చేస్తుండగా ఉదయం ప్లాట్ఫామ్ మూడు నుండి బయటకు వెళ్ళుతున్న మచిలీపట్నానికి చెందిన లంక దిలీవ్(20)లంక నిఖిల్ (20) అనే ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని వారి బ్యాగ్లను తనిఖీ చేయగా అందులో 27 కేజీల 400 గ్రాముల సిల్వర్ కడ్డీలు,మూడు లక్షల నగదు లభించిందన్నారు. అయితే సిల్వర్ కు సంబంధించి వారివద్ద ఎటువంటి బిల్లులు లభించలేదని, వారిని విచారణ చేయగా కర్ణాటకలోని బళ్ళారిలో తక్కువ ధరకు సిల్వర్ ను కొనుగోలు చేసి మచిలీపట్నానికి తీసుకు వెళ్లడానికి హుబ్లీ నుండి నర్సాపూర్ వెళ్ళు ఎక్స్‌ప్రెస్ రైల్లో బయల్దేరి విజయవాడలో దిగారన్నారు. ఇక్కడ నుండి మచిలీపట్నానికి వెళ్ళటానికి బయటకు వెళుతుండగా అనుమానాస్పదంగా సంచరిస్తూ ఉండటంతో పట్టుకున్నామని వివరించారు.

ఈ భూమి రామాలయానిదే అంటున్న గ్రామస్థులు...

రాజమహేంద్రవరం.మే 26 (ఆంధ్రపత్రిక): రాజమండ్రి రూరల్ మండలం పిడింగొయ్యి గ్రామంలో సర్వేనంబరు 533/1 గల భూమి శ్రీరాముల వారి ట్రస్టుకి చెందినదే అంటూ పిడింగొయ్యి గ్రామా నికి చెందిన గ్రామపెద్దలు, శ్రీరాముల వారి ట్రస్టు ప్రతినిధులు నొక్కిచెబుతున్నారు. రెవెన్యూ రికార్డుల్లో తొలుత ముస్లిం మైనార్టీలకు చెందిన భూమిగా ఉందని, అయితే 1933వ సంవత్సరంలోనే ముస్లిం వ్యక్తి నుండి తాము కొనుగోలు చేశామని, అయితే తాము కొనుగోలు చేసిన విషయం తెలియని కొందరు భూ మార్పిడి ముఠా సభ్యులు ఈ స్థలంపై కన్నువేశారని, ఏదోలా ఈ స్థలాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ ముఠాకు రెవెన్యూ అధికారులు కూడా సహకరిస్తుండటంతో వివాదానికి దారితీ స్తుందంటూ ఆలయ ట్రస్టు సభ్యులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే....రాజమండ్రి రూరల్ మండలం పిడింగొయ్యి గ్రామంలో రివిజన్ సర్వేనంబరు 533/1లో (పాత సర్వేనంబరు 284/4) ముస్లిం మైనార్టీలకు చెందిన ఖనీజా బేబీ పేరుతో 9.62 ఎకరాలు (రెవెన్యూ రికార్డు ఎ.రిజిస్ట్రర్ ప్రకారం.

అలాగే ఆర్.వో పట్టా 9883/ 1930) భూమి దఖలు పడి ఉంది. ఈ భూమిని సదరు ఖనీజాబేబీ తదనంతరం మహ్మద్ ఫజీయుద్దీన్ సాహెబ్ విక్రయించాడు (డాక్యు మెంట్ నంబరు 119/ 1933 తేదీ 15-01-1933). అనంతరం మహ్మద్ ఫజీయుద్దీన్ సాహెబ్ చెరుకూరి శేషాయమ్మకు విక్రయించాడు (డాక్యుమెంట్ నంబరు 237/1933 తేదీ 31-01 -1933). అనంతరం చెరుకూరి శేషాయమ్మ నుండి 8 మంది వ్యక్తులు కొనుగోలు చేశారు. (డాక్యుమెంట్ నంబరు 3129 / 1946. కొనుగోలు చేసిన వ్యక్తులు వరుసగా 1.తెల్లమేకల కృష్ణ మూర్తి, 2.కాడా నరసన్న, 3.చిచ్చారి సుబ్బన్న, 4.పంచికట్ల సత్తె య్య, 5.కాజా నరసన్న, 6.రేలంగి అయ్యన్న, 7.వంకా నాగన్న మరియు 8. రేలంగి వీరాస్వామి ఉన్నారు).

పపువా న్యూ గినియాలో దారుణం..

(మొదటిపేజీ తరువాయి)

సంఖ్య భారీగానే ఉన్నట్లు ఐరాస తాజాగా అంచనా వేసింది. దాదాపు 670 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని 'అంతర్జాతీయ వలసల సంస్థ తెలిపింది. దాదాపు నాలుగు ఫుట్బాల్ మైదానాల మేర విస్తీర్ణంలో శిథిలాలు పరచుకున్నట్లు సమాచారం."ప్రమాద సమయంలో తొలుత 60 ఇళ్లు కొండ చరియల కింద నేలమట్టమైనట్లు భావించాం. అయితే, స్థానిక అధికారుల లెక్కల్లో మొత్తం 150 ఇళ్లు శిథిలాల కింద కూరుకుపోయినట్లు తేలింది. దాదాపు 670 మంది సమాధి అయినట్లు వారు భావిస్తున్నారు. ఆరు నుంచి ఎనిమిది మీటర్ల లోతులో చిక్కుకుపోయిన వారు ప్రాణాలతో బయటపడే అవకాశం దాదాపు లేనట్లే" అని వలసల సంస్థ అధికారులు వెల్లడించారు. ఆదివారం నాటికి కేవలం అయిదు మృతదేహాలు మాత్రమే వెలికితీసినట్లు సమాచారం. మరోవైపు.. ప్రాణాలతో బయటపడిన వారిని అధికారులు సురక్షితమైన ప్రదేశాలకు తరలిస్తున్నారు.పపువా న్యూ గినియా రాజధాని పోర్ట్ మోర్స్బీకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎన్గా ప్రావిన్స్ ఈ విపత్తు సంభ వించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3 గంటలకు ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది. ఒకవైపు మరిన్ని కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచివుండటం.. మరోవైపు ప్రావిన్స్ రాజధాని వాబాగ్ నుంచి ఘటనాస్థలానికి చేరుకునే మార్గంలో తెగల ఘర్షణల కారణంగా బాధితులకు సహాయక సామగ్రి చేరవేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. సహాయక కాన్వాయ్లకు సైనికులు భద్రత కల్పిస్తున్నారు.

చంపుతామని బెదిరిస్తున్నారు..!

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు.ఈ మేరకు ఆదివారం నాడు ఎక్స్(ట్విటర్)లో ఆమె ఒక ట్వీట్ చేశారు. యూట్యూబ్ ఛానళు నడిపే ఇండిపెండెంట్ జర్నలిస్టులు కూడా ఆప్ అధికార ప్రతినిధుల అవతారమెత్తడం సరికాదన్నారు.దాడి ఘటనపై ఆ జర్నలిస్టులకు తన వెర్షన్ చెప్పుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఫోన్లు ఎత్తడం లేద న్నారు. తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని తమ పార్టీ నేతలు బెదిరిస్తున్నారని తెలిపారు.

ఆధార్పై రూమర్లు..

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతోంది.ఈ పుకార్లను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికారిక సంస్థ(ఉడాయ్) కొట్టిపారేసింది. ఆధార్లో కేవలం ఉచితంగా వివరాలు అప్డేట్ చేసుకోవడానికి మాత్రమే జూన్14 గడువని తెలిపింది. వివరాలు అప్డేట్ చేసుకోకపోయినా ఆధార్కార్డు పనిచేస్తుందని స్పష్టం చేసింది. అయితే ఆ తర్వాత ఆధార్ కేంద్రాలకు వెళ్లి ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందని వివరించింది.కాగా, ఉచితంగా ఆన్లైన్లో ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకునేందుకు ఉడాయ్ తొలుత 2023 డిసెంబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. తర్వాత ఈ గడువును రెండుసార్లు జూన్ 14 వరకు పొడిగించింది.ఈలోపు ఆన్లైన్లో తగిన పత్రాలు సమర్పించి ఉచితంగా వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డు కోసం పేరు నమోదు చేసుకున్న నాటి నుంచి పదేళ్లు పూర్తయిన వారు వివరాలను అప్డేట్ చేసుకోవాలని ఉడాయ్ గతంలో సూచించింది.

ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు..?

(మొదటిపేజీ తరువాయి)

ససరంలో ఆదివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఖర్గే మాట్లాడారు.ప్రధాని తనను తాను తీస్మార్ఖాన్ అనుకొంటున్నారని ఎద్దేవా చేశారు. అయితే ప్రజలే తీస్మార్ఖాన్లని గుర్తుంచుకోవాలన్నారు. మోదీ మూడోసారి ప్రధాని అయితే ప్రజలు ఏమీ మాట్లాడటానికి కూడా ఉండదన్నారు. ఈ లోక్సభ ఎన్నికలు ప్రజలు వర్సెస్ మోదీయే తప్ప రాహుల్ వర్సెస్ మోదీ కానే కాదన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్..

(మొదటిపేజీ తరువాయి)

స్పీడ్లో ఉండటంతో డ్రైవర్ చాకచక్యంగా బ్రేక్లు వేసి మిగతా బోగీలు పడిపోకుండా జగ్రత్తపడ్డారు. దీంతో గుంటూరు సికింద్రాబాద్ మార్గంలో పలురైళ్లు ఆలస్యంగా తిరుగుతున్నాయి. శబరిఎక్స్ ప్రెస్ను మిర్యాలగూడలోనే నిలిపివేశారు. జన్మభూమి ఎక్స్ప్రెస్ పిడుగురాళ్లలో నిలిపివేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడు తున్నారు.

ఆర్మీ చీఫ్ పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ,మే 26 : ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే పదవీ కాలం పొడిగింపు ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే పదవీకాలాన్ని కేంద్రం నెల రోజులు పొడిగించింది. జూన్ 30 వరకు ఆర్మీ చీఫ్గా కొనసాగనున్నారు.పదవీకాలం పొడిగింపునకు కేబినెట్ అపాయింట్మెంట్ కమిటీ ఆదివారం ఆమోదం తెలిపింది. మనోజ్ పాండే ఈ నెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. గతంలోనూ కేంద్రం ఆయన పదవీకాలాన్ని పొడిగించిన సంగతి తెలిసిందే.మనోజ్ పాండే ఏప్రిల్ 30, 2022న ఆర్మీ చీఫ్గా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ పాండే.. ఇప్పటి వరకు ఆర్మీ వైస్ చీఫ్గా ఉన్న జనరల్ పాండే, కార్ప్స్ ఆఫ్ ఇంజినీర్స్ విభాగం నుంచి ఈ అత్యున్నత పదవికి ఎంపికైన మొదటి వ్యక్తి. జనరల్ మనోజ్ పాండే నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో శిక్షణ అనంతరం 1982లో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్లో విధుల్లో చేరారు. 39 ఏళ్ల కెరీర్లో పలు కీలక బాధ్యతలు చేపట్టారు. పశ్చిమ ప్రాంతంలో ఇంజనీర్ బ్రిగేడ్కు, నియంత్రణ రేఖ వద్ద ఇన్ఫాంట్రీ బ్రిగేడ్కు, లదాఖ్ సెక్టార్లో మౌంటేన్ డివిజన్కు నేతృత్వం వహించారు. 2001లో పార్లమెంటుపై ఉగ్ర దాడి అనంతరం జమ్మూ కశ్మీర్లోని పల్లన్వాలా సెక్టార్లో ఆపరేషన్ పరాక్రమ్ సందర్భంగా ఇంజనీర్ రెజిమెంట్కు సారథ్యం వహించారు. తూర్పు కమాండ్ బాధ్యతలు చూశారు.

రౌత్ సంచలన ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

కీలక నేత, ఎంపీ సంజయ్రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత లోక్సభ ఎన్నికల్లో బీజేపీ సీనియర్ నేత, కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని నాగ్పూర్లో ఓడించేందుకు షా, ఫడ్నవిస్లు పనిచేశారని రౌత్ ఆరోపించారు.'మోదీ, షా, ఫడ్నవిస్లు కలిసి గడ్కరీని ఓడించేందుకు గట్టిగా పనిచేశారు. అయితే గడ్కరీని ఓడించడం సాధ్యం కాదని గ్రహించిన తర్వాత ఫడ్నవిస్ ఆలస్యంగా నాగ్పూర్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మాటలు నేను కాదు ఆర్ఎస్ఎస్ క్యాడరే బహిరంగంగా చెబుతోంది' అని శివసేన(ఉద్ధవ్) అధికారిక పత్రిక సామ్నాలో రౌత్ కథనం రాశారు.మరోపక్క అజిత్ పవార్కు చెందిన ఎన్సీపీ చెందిన క్యాండిడేట్లను ఓడించేందుకు సీఎం షిండే ఒక్కో నియోజకవర్గంలో రూ.25 కోట్ల నుంచి 30 కోట్ల దాకా ఖర్చు చేశారు. ఈసారి మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే ఉత్తరప్రదేశ్లో సీఎం యోగిని మారుస్తారు'అని రౌత్ తన కథనంలో పేర్కొన్నారు.కాగా, రౌత్ రాసిన ఈ కథనంపై మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే ఫైర్ అయ్యారు. నిజానికి రౌత్ శివసేన అభ్యర్థుల గెలుపు కోసం కాకుండా ఎన్సీపీ(శరద్పవార్) అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. రౌత్కి దమ్ముంటే 2019లో సీఎం అవడానికి ఆయన చేసిన ప్రయత్నాలపై కథనం రాయాలని సవాల్ విసిరారు.

తీవ్ర తుపానుగా రెమాల్..

(మొదటిపేజీ తరువాయి)

దళం ద్వారా అన్ని రకాల సహాయం అందించాలని ప్రధాని మోదీ ఆదేశించారు.తీవ్ర తుపానుగా బలపడిన 'రెమాల్' ఈరోజు అర్ధరాత్రి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ మధ్య తీరాన్ని దాటుతుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. తుపాను ప్రభావంతో గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. గంటకు 135 కిలోమీటర్ల వేగంతోనూ గాలులు వీచే అవకాశముందని తెలిపింది. ముందస్తు చర్యల్లో భాగంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించారు.

అమిత్ షా కీలక ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

శాతం నమోదైంది. ఇది చాలా పెద్ద పరిణామం. కాశ్మీర్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగియడం మోదీ సర్కార్కు దక్కిన అతిపెద్ద విజయం. ఎన్నికలు ముగిసిన వెంటనే కాశ్మీర్కు రాష్ట్ర హోదా ఇస్తాం'అని షా పేర్కొన్నారు.

సన్న బియ్యం మీరు ఎంత ఇస్తే అంతా కొంటాం: మంత్రి ఉత్తమ్ సవాల్

హైదరాబాద్,మే 26 (ఆంధ్రపత్రిక) : బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన గాంధీభవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నేను వెయ్యి కోట్లు తీసుకున్నానని..నీచపు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు."వినతి పత్రాలు తెచ్చి.. లోపలికి వెళ్లి భూములు సెటిల్మెంట్ మాట్లాడినట్టు కాదు. మేము అధికారంలోకి వచ్చే నాటికి సివిల్ సప్లైస్ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది, డీఫాల్ట్ చేసే మిలర్లకు మళ్లీ ధాన్యం ఇవ్వడం లేదు. డీఫాల్ట్ మిల్లర్లతో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై మాట్లాడుతున్నారు" అని ఉత్తమ్ దుయ్యబట్టారు.సన్న బియ్యం మీరు ఎంత ఇస్తే అంతా కొంటాం అంటూ కేటీఆర్, మహేశ్వర్రెడ్డికి మంత్రి ఉత్తమ్ సవాల్ విసిరారు.

మాకు సాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల సముద్ర చుట్టాలు పెరిగిపోతున్నాయని, వాటినుంచి దక్షలు కల్పించుకునేందుకు తమకు అంతర్జాతీయ నిధులు సమకూర్చాలని ఆయన కోరారు. ప్రపంచవ్యాప్తంగా దేవటం ఉద్గారాలు మాత్రమే మాల్దీవుల నుంచి వెలువడుతున్నాయని, కానీ పర్యావరణ సంక్షోభం, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నష్టపోతున్న దేశాల్లో మాల్దీవులు ప్రథమస్థానంలో ఉంటోందని ముయిజ్జు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ప్రముఖ బ్రిటన్ పత్రిక ది గార్డియన్ కథనాన్ని ప్రచురించింది. ధనిక దేశాలన్నీ మానవతా సాయం చేసి మాల్దీవులు లాంటి దేశాలను ఆదుకోవాలని ఆయన అభ్యర్థించారు. పర్యటకమే ప్రధాన వనరుగా మనుగడ కొనసాగిస్తున్న ద్వీప దేశాలు (ఎస్ఐడీఎస్) ప్రతీ పద్యేదోసారి సమావేశమవుతుంటాయి. ఇక్కడ ఆయా దేశాల అభివృద్ధి లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యల గురించి చర్చిస్తారు. తాజాగా మాల్దీవులు, అటిగ్వా బార్బుడా సంయుక్త అధ్యక్షతన సోమవారం సదస్సు ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో ముయిజ్జు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నామమాత్రపు అభివృద్ధి సాధించిన దేశాల ఆదాయంతో పోలిస్తే, అందులో కేవలం 1 శాతం ఆదాయం మాత్రమే ఎస్ఐడీఎస్ దేశాలకు వస్తోందని ముయిజ్జు వ్యాఖ్యానించారు. కానీ, ప్రపంచ ద్రవ్యనిధి లెక్కల ప్రకారు మాల్దీవులు తలసరి జీడీపీ దిలీ, మెక్సికో, మలేషియా, చైనా తలసరి జీడీపీ కంటే ఎక్కువగా ఉంది. సముద్ర మట్టాల పెరుగుదల వల్ల కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు మాల్దీవులకు కనీసం 500 మిలియన్ డాలర్ల ధనం అవసరమవుతుందని ముయిజ్జు పేర్కొన్నారు. ధనిక దేశాలు సాయం చేయకపోతే ఎంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుకోవడం తలకు మించిన భారమవుతుందన్నారు.తొలిసారిగా 1995లో మొదటి ఎస్ఐడీఎస్ సమావేశం జరిగింది. సముద్రజలాలు పెరగడు వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రధానంగా చర్చించారు. మాల్దీవులలోని 1182 ప్రాంతాల్లో యేటా సముద్ర చట్టం 3.3 అడుగుల మేర పెరుగుతుందని అంచనా వేశారు. అయితే, అప్పటి మాల్దీవులు అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ ముందస్తు చర్యల్లో భాగంగా మాలె సమీపంలో సముద్ర మట్టానికి 2 మీటర్ల ఎత్తులో 2 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృత్రిమ దీవిని నిర్మించి పర్చబడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తపడ్డారు. మరోవైపు గతేడాది సెప్టెంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైన ముయిజ్జు.. పెరుగుతున్న సముద్ర మట్టం వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుదు దాదాపు అపార్ట్మెంట్లతో 'రాస్ మాలె' పేరిట కృత్రిమ ద్వీపాన్ని ఆవిష్కరించారు. అయితే, దీనిని మౌలిక సదుపాయాల కల్పనగా వర్గీకరించినందున వాతావరణ నిధులకు అర్హత సాధించలేకపోయింది. అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ముయిజ్జు చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మాల్దీవులలోని కీటక నిర్మాణ పనులను చైనా సంస్థలకే కట్టపడుతున్నారు.

ఏపిలో రాజకీయ ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

పొలిటికల్ టెన్షన్ మొదలైంది. దీంతో..ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. కొనసాగుతున్న ఉత్కంఠ కౌంటింగ్ రోజు ఏం జరగబోతోందన్న ఆందోళన అందరిలోనూ సమొదలైంది. వైసీపీ నేతలు తాజాగా డీజీపీని కలిసారు. కౌంటింగ్ రోజు భద్రత పైన చర్చించారు. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి సైతం కౌంటింగ్పై కీలక వ్యాఖ్య లు చేశారు. ఇన్నాళ్లు కలిసి పనిచేసిన కూటమి నేతలు, కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాల్సిన టైమ్ వచ్చిందన్నారు. కౌంటింగ్ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నేతలను కోరారు. దీంతో..ఎన్నికల సంఘం అలర్ట్ అయింది. పోలింగ్ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో కౌంటింగ్.. ఆతర్వాత జరిగే పరిణామాలపై ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యేక అధికారుల నియామకం ఏపీ ఎలక్షన్ కౌంటింగ్లో హింసాత్మక ఘటనలు జరగకుండా అన్ని జిల్లాలకు స్పెషల్ పోలీసు ఆఫీసర్లను నియమించారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించిన పల్నాడులో అత్యధికంగా 8 మంది పోలీస్ అధికారులను నియమించారు. ఈసీ కీలక నిర్ణయాలు మరోవైపు ఈసీ కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల దగ్గర మూడంచెల భద్రత ఏర్పాటు చేసింది. కౌంటింగ్ రోజున భద్రత కోసం ఎన్నికల సంఘం భారీగా కేంద్ర బలగాలను రాష్ట్రానికి రప్పించింది. పూర్తిగా కేంద్రబలగాల నిఘా నీడలో కౌంటింగ్ జరిగేలా ప్లాన్ చేసుకుంది. కౌంటింగ్ తర్వాత కూడా విజయోత్సవాలు, ఊరేగింపులు, కవ్వింపులు లేకుండా స్పెషల్ యాక్షన్ తీసుకుంటుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపడుతోంది. అటు ప్రధాన పార్టీల మధ్య గెలుపు పైన ఉత్కంఠ కొనసాగుతుంటే..పోలింగ్ అనంతర పరిణామాలతో ఏర్పడిన ఉద్రిక్తత మరో టెన్షన్కు కారణమవుతోంది.

ఈదురుగాలులకు కూలిన రేకుల షెడ్డు

చిన్నారి సహా నలుగురి మృతి

నాగర్కర్నూల్, మే 26 (ఆంధ్రపత్రిక) : తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షం విషాదాన్ని నింపింది. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరులో ఈదురు గాలులకు నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కూలి పదేళ్ల చిన్నారి సహా నలుగురు మృతి చెందారు. ఈ ఘటనలో మరో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు శివారులో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో వ్యవసాయ పొలంలో నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కిందకు అక్కడే పని చేస్తున్న తొమ్మిది మంది వెళ్లారు. గాలి బలంగా వీయడంతో షెడ్డుపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా నిర్మాణంలో ఉన్న గోడ కూలిపోవడంతో ఆ గోడ పక్కనే ఉన్న యజమాని మల్లేశ్, అతని పదేళ్ల కుమార్తె సహా అక్కడ పని చేసే మరో ఇద్దరు కూలీలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇది ఇలావుండగా, మేడ్చల్ జిల్లా కీసర మండలంలో గాలి దుమారంతో కూడిన వర్షాల కారణంగా రోడ్డు పక్కన ఉన్న చెట్టు విరిగిడింది. దీంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. తిమ్మాయిపల్లి గ్రామ సమీపంలోని కీసర నుంచి షామీర్ పేట వైపు వెళ్లే రోడ్డు పక్కన ఇద్దరు బైక్పై వెళుతున్నారు. వారిపై చెట్టు పడటంతో వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే అతడ్ని ఇసీఐఎల్లోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రామ్రెడ్డి, ధనుంజయగా గుర్తించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో హైదరాబాద్ తోపాటు పలు ప్రాంతాల్లో పెద్ద చెట్లు విరిగి పడిపోయాయి.

ఇండియా కూటమిదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

భట్టి విక్రమార్క తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్సభ పరిధిలో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో ప్రసంగించారు. దేశంలో వరి, పత్తి, చెరకు రైతులకు మద్దతు ధర లభించడం లేదని, ప్రధాని మోదీ నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతుల ధనాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ హక్కు కల్పిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు. దేశంలోని పట్టభద్రులు, డిప్లొమా చేసిన వారందర్నీ ఈ పరిధిలోకి తీసుకొస్తామన్నారు.దేశంలోని పబ్లిక్, ప్రైవేటు సెక్టార్లలో సుమారు 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆగస్టు 15 లోపు ఇండియా కూటమి ఈ ఉద్యోగాలను భర్తీ చేస్తుం దని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలు, ఆస్పత్రుల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. కోట్లాది మంది నిరుద్యోగుల ఖాతాల్లో ఏడాదికి రూ. లక్ష నగదును జమచేస్తామన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు ఇస్తున్న రోజువారి కూలీ.. రూ.250ని రూ.400కి పెంచడంతోపాటు ఆశావర్కర్ల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పారు.గత పదేళ్ల వ్యవధిలో ప్రధాని మోదీ 25 మందికి సంబంధించిన రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని, ఆ డబ్బుతో 24 ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయొచ్చని చెప్పారు. భాజపా ప్రభుత్వం 25 మందిని కుబేరులని చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది దేశ ప్రజల్ని లక్షాధికారులని చేస్తుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ను చూసి భాజపా భయపడుతోందని, అందుకే కాంగ్రెస్ నేతల్ని టార్గెట్ చేస్తూ మోదీ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆల్ ఇండియా సర్వీసు అధికారుల్లో ఎస్సీ, ఎస్టీలు ఎంతమందో చెప్పడం లేదని, ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం పోస్టులు కేటాయిస్తామని చెప్పారు. మహిళలకు జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.

దూసుకొస్తున్న రెమాల్ తుఫాను..!

విశాఖ,మే 26 (ఆంధ్రపత్రిక) : బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాను ఉధృతంగా మారి తీవ్ర తుపానుగా కొనసాగుతోంది. అర్ధరాత్రి బెంగాల్ సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.తుపాను ఎఫెక్ట్తో కోల్కతాలో పలు విమానాలను రద్దయ్యాయి.బెంగాల్లో తీర ప్రాంతం అల్లకల్లోలంగా మారింది. తీర ప్రాంతాల్లో 120 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. ఉత్తర ఒడిశా, బెంగాల్, ఈశాన్యం రాష్ట్రాలకు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు పడే అవకాశముందని.. రేపటి వరకు వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.మరోవైపు.. నైరుతి రుతుపవనాలు నైరుతి బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని మిగిలిన భాగాలు, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని భాగాలు, ఈశాన్య బంగాళాఖాతంలో కొన్ని ప్రాంతాలకు విస్తరించాయి.ఆదివారం నాటికి నైరుతి బంగాళాఖాతం, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించను న్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 31లోగా కేరళ తీరాన్ని తాకే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొంది. రాగల రెండు రోజుల్లో ఏపీలోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మళ్లీ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

ఓట్ల లెక్కింపు పైన సీఈవో ఆదేశాలు..

(మొదటిపేజీ తరువాయి)

బ్యాలెట్ను లెక్కిస్తారు. ఆ తరువాత ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లో ఉద్యోగులు ఎవరికి ఓటు వేసారనే దాని పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ దశలో ఈ ఓట్ల లెక్కింపు పైన తాజాగా సీఈవో కీలక ఆదేశాలు ఇచ్చారు. తాజా ఆదేశాలు బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సంతకమున్నా సీల్ లేదని పోస్టల్ బ్యాలెట్ ఇన్వ్యాలిడ్ చేయకూడదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. రిటర్నింగ్ అధికారి సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకు సంబంధం లేదని సీఈవో స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్పైనా గెజిటెడ్ అధికారి సంతకం ఉంటే సీల్ లేదని వాటిని ఇన్వ్యాలిడ్గా పరిగణించకూడదని పేర్కొన్నారు. ఓటర్ తమ ఓటును బ్యాలెట్ పేపర్లో సక్రమంగా వేశారా.. లేదా.. అని మాత్రమే చూడాలని మీనా ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు పంపినట్లు సీఈవో మీనా వెల్లడించారు. దీనిపై రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సూపర్ వైజర్లకు జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే సమాచారం ఇవ్వాలంటూ ఆదేశాల్లో పేర్కొన్నారు. అవసరమైతే శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వెనక రిటర్నింగ్ అధికారి సీల్ వేయడం.. ఆయన బాధ్యతే అని స్పష్టం చేశారు. అదే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్లో గెజిటెడ్ అధికారి సంతకం చేయడం, సీల్ వేయడం కూడా అక్కడి అధికారులు బాధ్యతే అని గుర్తుచేశారు. వీటిని అడ్డుగా చూపి ఇన్వ్యాలిడ్గా పరిణించకూడదన్నారు. సీఈవో ఆదేశాలతో పార్టీలకి భారీ ఊరట లభించినట్లు అయ్యింది. ప్రభుత్వ ఉద్యోగులంతా తమ వెంటే ఉన్నారంటూ టీడీపీ శ్రేణులు చెప్తున్నారు. తమ హాయంలో ఇచ్చిన ఉద్యోగాలతోనే ఈ సారి పోస్టల్ బ్యాలెట్ సంఖ్య పెరిగిందని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. టీడీపీ కూటమి చెబుతున్నట్లుగా ఏకపక్షంగా పోస్టల్ బ్యాలెట్ ఉండదని అంచనా వేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ ఆమోదం పైన వస్తున్న కొన్ని సందేహాలకు సమాధానం వచ్చింది. ఈ తాజా ఆదేశాలతో తమ ఓటు శాతం పెరిగే అవకాశం ఉందని వైసీపీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నగల దుకాణంలో కట్టల కొద్దీ..

కోట్లాది నగదు!

మహారాష్ట్ర, మే 26 : మహారాష్ట్రలోని నాసిక్లో ఓ నగల దుకాణంలో ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో కట్టల కొద్దీ కోట్లాది రూపాయల నగదు పట్టుబడింది. స్థానిక సురానా జ్యువెలర్స్ యజమాని అప్రకటిత లావాదేవీలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ ఆదివారం దాడులు నిర్వహించింది.ఈ సోదాల్లో సుమారు రూ.26 కోట్ల నగదు, రూ.90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐటీ శాఖ అధికారులు తెలిపారు.ఆదాయపు పన్ను శాఖ వివిధ బృందాలను ఏర్పాటు చేసి ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. జ్యువెలర్స్ యజమాని కుటుంబ సభ్యుల ఇళ్లలో కూడా సోదాలు జరిగినట్లు సమాచారం. ఓ బులియన్ ట్రేడర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు, ఆస్తులు లభించడం చర్చలకు దారితీసింది. ప్రస్తుతం ఆ వ్యాపారి సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఆదాయపు పన్ను శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇటీవల నాందేడ్లో రూ.170 కోట్ల విలువైన లెక్కల్లోకి రాని ఆస్తులను సీజ్ చేసింది. తరువాత తాజాగా నాసిక్లో ఈ దాడులు నిర్వహించింది. ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య మహారాష్ట్రలో కలకలం రేపింది. ఈ నోట్లను లెక్కించడానికి ఆదాయపు పన్ను శాఖకు చాలా గంటల సమయం పట్టింది. దీని కోసం పలు బృందాలను పిలిపించగా ఆ తర్వాత బయటకు వచ్చిన గణాంకాలు దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి.

వెయ్యి కోట్ల కుంభకోణం

- కేటీఆర్ సంచలనం..!!

హైదరాబాద్,మే 26 (ఆంధ్రపత్రిక) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేసారు. పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం జరిగిందన్నారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు.. మొత్తంగా వెయ్యి కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను తెలంగాణ ప్రభుత్వం ఖండించింది. కీలక ఆరోపణలు మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వం పైన అవినీతి ఆరోపణలు చేసారు. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడీకి తెరలేపి.. జనవరి 25న కమిటీ వేసింది. అదే రోజు మార్గదర్శకాలు జారీ చేసి.. టెండర్లను పిలిచిందని వివరించారు. ప్రత్యేక నిబంధలు పెట్టి కేవలం నాలుగు కంపెనీలకే టెండర్లు వచ్చేటట్టు చేశారు. కేంద్రీయ బండార్, ఎల్జి ఇండస్ట్రీస్, హిందూస్తాన్ కంపెనీ, నాక్హాఫ్ అనే నాలుగు సంస్థలు ఈ టెండర్లను దక్కించుకున్నాయని చెప్పారు. రూల్స్ మినహాయించారు గురుకులాల్లో కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత సరిగ్గా పనిచేయలేదని కేంద్రీయ బండార్ అనే సంస్థను 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేంద్రీయ బండార్ సంస్థ కోసం రూల్స్ను రిలాక్స్ చేశారని వివరించారు. మిల్లర్లు క్వింటాలుకు 210 చెల్లించి కొనుగోలు చేస్తామని సుముఖత వ్యక్తం చేసినప్పటికీ.. ఆ నాలుగు కంపెనీలకే టెండర్లు కట్టబెట్టారన్నారు. అయితే, క్వింటాలుకు దాదాపు 200 తగ్గించి.. 1885-2007 రూపాయలకు కొనుగోలు చేసేలా ఒప్పందం చేశారని చెప్పుకొచ్చారు. మిల్లర్లతో నేరుగా ఆర్థికపరమైన లావాదేవీలు చేస్తూ మనీలాండరింగ్కు పాల్పడ్డారన్నారు. గోదాముల్లోని ధాన్యాన్ని తీసుకుపోకుండా రైస్ మిల్లర్లపై బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారు. ఏం జరుగుతోంది టెండర్లు వేసింది 1885-2007 రూపాయలకు గానీ.. క్వింటాలుకు 2230 రూపాయలు చెల్లించాల్సిందే అని రాష్ట్రంలో ఉన్న నాలుగు వేల మంది రైస్ మిల్లర్లను కాంట్రాక్ట్ సంస్థలు బ్లాక్మెయిల్ చేస్తున్నాయని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. దాదాపు 35లక్షల మెట్రిక్ టన్నులకు 200 చొప్పున చూసుకున్నా 700 కోట్ల అదనపు డబ్బు మనీలాండరింగ్ ద్వారా మిల్లర్ల దగ్గర వసూలు చేస్తున్నారని వివరించారు. అసలు సంబంధం లేని ప్రైవేటు సంస్థలు.. ప్రభుత్వం తరఫున డబ్బులు ఎలా వసూలు చేస్తాయని కేటీఆర్ ప్రశ్నించారు.

ఎస్ఆర్ఎంలో ఆప్కాబ్ ఉద్యోగులకు శిక్షణా తరగతులు

- ముఖ్య అతిథిగా హాజరైన ఆప్కాబ్ ఎండీ ఆర్ఎస్ రెడ్డి

అమరావతి,మే 26 (ఆంధ్రపత్రిక): ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులకు రెండు రోజుల పాటు నైపుణ్య అభివృద్ధి పై శిక్షణా తరగతులు జరిగాయి. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 30 మందికి పైగా కోఆపరేటివ్ బ్యాంకు బ్రాంచి మేనేజర్లు, సీనియర్ ఆఫీసర్లు ఈ వర్క్ షాప్ నకు హాజరయ్యారు. మేనేజ్మెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద ఉద్యోగులకు నిపుణులు పలు సూచనలు చేశారు. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచుకోవడమే కాకుండా కస్టమర్ రిలేషన్ షిప్ను పెంచుకునే అంశాలను వివరించారు. ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులతో సంభాషించారు. ఎండీపీ ప్రోగ్రాము ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ ఆరోరా, ఇన్ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కల్లూరి వినాయక్, పారీ స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్, శైలజ కొసరాజు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుండి 5వరకు తిరుమలలో హనుమజ్జయంతి ఉత్సవాలు

- ఆకాశగంగ అంజనా దేవి - బాలాంజనేయ స్వామివారికి ప్రత్యేక అభిషేకం
- జాపాలి తీర్థం వద్ద హనుమాన్ చాలీసా యొక్క సామూహిక పఠనం

తిరుమల,మే 26 (ఆంధ్రపత్రిక): జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు అంజనాద్రి ఆకాశ గంగ ఆలయం, జపాలి తీర్థంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ ఐదు రోజులు పాటు ఆకాశ గంగలో శ్రీ బాలాంజనేయ స్వామి, శ్రీ అంజనాదేవికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడంతోపాటు జపాలి తీర్థంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

ఆకాశ గంగలోని అంజనాద్రి ఆంజనేయ ఆలయంలో: హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశ గంగలోని శ్రీ అంజనాదేవి- శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో ఈ ఐదు రోజుల పాటు ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు అభిషేకం చేయనున్నా రు. మొదటి రోజు జూన్ 1న మల్లెపూలు, జూన్ 2న తమలపాకులు, జూన్ 3న ఎర్ర గన్నేరు మరియు కనకాంబరం, జూన్ 4న చామంతి మరియు చివరి రోజైన జూన్ 5న సింధూరంతో అభిషేకం చేస్తారు. వేద పండితులచే శ్రీ ఆంజనేయ సహస్ర నామార్చన, మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి, అంజనా దేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు ఆకాశ గంగ వద్ద శ్రీ ఆంజనేయ జన్మ వృత్తాంతంపై ప్రవచన కార్యక్రమం ఉంటుంది.

జపాలిలో: ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుండి 3 గంటల మధ్య దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా యొక్క సామూహిక పారాయణం నిర్వహించనున్నారు. జూన్ 1న హరికథ, జూన్ 2 న అన్నమా చార్య ప్రాజెక్ట్ కళాకారులచే సంకీర్తనలు, జూన్ 3న పురంధర దాస సంకీర్తనలు, జూన్ 4న హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే భజన, జూన్ 5న అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే హరికథ గానం నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్య ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులచే నృత్య కార్యక్రమాలు ఉంటాయి.

నాద నీరాజనం వేదికపై:

నాద నీరాజనం వేదికపై ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుండి 4 గంటల మధ్య శ్రీ హనుమన్ జననం, శ్రీ హనుమంతునికి సంబంధించిన ఇతర ఆసక్తికరమైన అంశాలపై ప్రముఖ వేద పండితులచే ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు.

జగన్‌కు సీఎస్ గులాంగా మారారు

తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి,మే 26 (ఆంధ్రపత్రిక): ఏపీ సీఎస్ జవహర్రెడ్డిపై తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ సీఎస్ కూడా ఇలా దిగజారలేదు. జవహర్ రెడ్డి చీఫ్ సెక్రటరీ కాదు, చీప్ సెక్రటరీ. ఆయన హయాంలో రాష్ట్రంలోని వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు శాసనసభలో ఆమోదించిన బడ్జెట్ కేటాయింపులకు విలువ లేకుండా చేశారు. వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్ అండ్ బి విద్య తదితర కీలక శాఖలకు కేటాయించిన నిధులను ఇష్టారాజ్యంగా మళ్లించే అధికారం మీకెవరిచ్చారు? జగన్‌కు సీఎస్ గులాంగా మారి చట్టాలను బూటు కాళ్ల కింద నలిపేయడం దుర్మార్గం. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖను భూకుంభకోణాలకు అడ్డాగా మార్చేశారని సోమిరెడ్డి ప్రశ్నించారు.

జూన్ 12న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

నోయిడాలో స్కూల్ బ్యాగులు తయారు చేసే ఫ్యాక్టరీని సందర్శించిన పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

విజయవాడ, మే 26 (ఆంధ్రపత్రిక): విద్యాకానుక కిట్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే స్కూల్ బ్యాగులు తయారు చేసే ఫ్యాక్టరీని పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాకానుక కిట్ లో ప్రధానమైన స్కూల్ బ్యాగుల నాణ్యత బాగుందని కొనియాడారు.ఎట్టి పరిస్థితిలోను జూన్ 5, 2024 నాటికి విద్యాకానుక బ్యాగులను సరఫరా చేయాలన్న నోయిడా కంపెనీ నిబద్ధత ఆకట్టుకుందన్నారు. స్కూల్ బ్యాగ్ 45 సెంటీమీటర్ల పొడవు, 33 సెంటీమీటర్ల వెడల్పు మరియు 15 సెంటీమీటర్ల లోతు, 0.42ఎంఎం మందంతో ఉందన్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, ట్యాబ్‌లు మరియు ఇతర ముఖ్యమైన వస్తువులను బ్యాగ్‌లో ఉంచడానికి సరిపోయేంత పరిమాణంలో బ్యాగ్ ఉందని వివరించారు. సంవత్సర కాలంగా ఉండేందుకు సరిపోతుంది అన్నారు. విద్యార్థులు తమ అన్ని ముఖ్యమైన అధ్యయన సామాగ్రిని తీసుకువెళ్లేందుకు వీలుగా తయారవుతున్న స్కూల్ బ్యాగులు విద్యార్థులకు వరంలాంటిదన్నారు. ఈ బ్యాగులను జూన్ 12, 2024న విద్యార్థులకు పంపిణీ చేయనున్నామన్నారు.

జాలీ రైడ్

సైకిలు మీద ప్రేమ షికారుకు వెళ్లారు సందీప్ కిషన్, అపర్ణా బాలమురళి. ఈ జాలీ రైడ్‌లో 'పీచు మిఠాయ్...' అంటూ పాట పాడుకున్నారు. ధనుష్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన 'రాయన్'లో సందీప్ కిషన్, అపర్ణా బాలమురళి ఓ జంటగా నటించారు. సినిమాలో ఈ ఇద్దరి మధ్య 'పీచు మిఠాయ్..' అంటూ సాగే రొమాంటిక్, మెలోడీ సాంగ్‌ను విడుదల చేశారు. ఏఆర్ రెహమాన్ స్వరపరచిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా విజయ్ ప్రకాశ్, హరిప్రియ పాడారు. తెలుగు, తమిళ భాషల్లో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 13న రిలీజ్ కానుంది. తెలుగు వెర్షన్‌ని ఏషియన్-సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి విడుదల చేయనుంది.

పాన్ ఇండియా క్రేజ్

నేషనల్ క్రష్ రష్మిక రేంజ్ ఇప్పుడు పాన్ ఇండియాలో మారు మ్రోగిపోతుంది. పుష్ప.. యానిమల్ విజయాలతో తనకంటూ బ్రాండ్ ఇమేజ్‌ని క్రియేట్ చేసుకుంది. ఇదంతా నటనకు ఆస్కారం ఉన్న పాత్రలతోనే సాధ్యమైంది అన్నది అంతే వాస్తవం. తొలి సినిమా ఛలో నుంచి యానిమల్ వరకూ కథల విషయంలో ఎంతో సెలక్టివ్‌గా వెళ్లింది. హీరోయిన్‌గా తన పాత్రకు ఎలాంటి ప్రయార్టీ ఉంది? ఒకే చెబితే సక్సెస్ అవుతుందా లేదా? గుర్తింపు దక్కుతుందో లేదా? ఇలా ఎన్నో కొలమానాలతో ఆ సినిమాలు చేసింది. సీతారామంలో ముస్లీం యువత పాత్రలో గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చింది. తెరపై కనిపించింది కాసేపే అయినా కథను మలుపు తిప్పే పాత్ర కావడంతో ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. డియర్ కామ్రేడ్ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వనప్పటికీ నటిగా మంచి పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అలా ఇంతవరకూ పాత్రల ఎంపిక పరంగా రష్మిక ఎక్కడా ఫెయిల్ అవ్వలేదు. హీరోల పాత్రలకు ధీటుగానే ఆమె పాత్ర ఉండేలా చూసుకుంది. ఆవిషయంలో మేకర్స్ నుంచి మంచి సహకారం అందింది. ఇటీవలే సల్మాన్ ఖాన్ హీరోగా మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సికందర్‌లోనూ ఎంపికైంది. అయితే ఈ సినిమా విషయంలో రష్మిక నిర్ణయం సరైనదేనా? అన్న సందేహాలు నెట్టింట వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మురగదాస్ సినిమాల్లో హీరోయిన్ పాత్రకు పెద్దగా వెయిట్ ఉండదు. ఆయన తొలి సినిమా నుంచి హీరోయిన్ అంటే కమర్శియల్ కోణంలో కనిపిస్తుంది తప్ప! నటనకు ఆస్కారం ఉండదు. హీరో వన్ మ్యాన్ షోతోనే ఆయన కథలుంటాయి. అందులోనూ సల్మాన్ ఖాన్ లాంటి హీరోతో హీరోయిన్ అంటే? ఆయన ఇమేజ్ ముందు రష్మిక తేలిపోతుందా? అన్న సందేహాలు తెరపైకి వస్తున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మురగదాస్ మలుస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక సికందర్‌కి కమిట్ అవ్వడం సరైన నిర్ణయమేనా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఉత్తమ నటిగా చరిత్ర

ప్రతిష్టాత్మక కేన్స్ చిత్రోత్సవాల్లో భారతీయ సినిమా అరుదైన ఘనత సాధించింది. 'అన్ సర్టెయిన్ రిగార్డ్' విభాగంలో భారతీయ నటి అనసూయ సేన్ గుప్తా ఉత్తమ నటిగా నిలిచింది. 'ది షేమ్ లెస్' అనే హిందీ సినిమాలో అత్యుత్తమ నటనకు గానూ ఈ అవార్డు దక్కింది. ఈ చిత్రాన్ని బల్గేరియా దర్శకుడు కాన్ స్టాంటిన్ బోజ్ నోవ్ తెరకెక్కించారు. ఈ విభాగంలో పురస్కారం అందుకున్న తొలి భారతీయురాలిగా అనసూయ చరిత్ర సృష్టించారు.

క్రేజీ కాంబో! వెట్రిమారన్-చరణ్

సౌత్ ఇండస్ట్రీలో కల్ట్ అండ్ రా కంటెంట్‌తో సినిమాలు చేస్తూ సక్సెస్‌లు అందుకున్న దర్శకుడు ఎవరంటే వెంటనే వెట్రిమారన్ పేరు చెబుతారు. వెట్రిమారన్ అంటే ఆడుకాలం, విసారణై, వడాచెన్నై, అసురన్, విడుతలై 1 లాంటి సినిమాలు గుర్తుకొస్తాయి. రియల్ లైఫ్ సంఘటనలని, సమాజంలో బడుగు బలహీన వర్గాల సంఘర్షణని వెట్రిమారన్ తన సినిమాలతో తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తారు. అందుకే అతని సినిమాలకి ఓ ప్రత్యేకత ఉంటుంది. కల్ట్ కంటెంట్‌ని తెరపై ఆవిష్కరించడంలో వెట్రిమారన్‌ని మించిన దర్శకులు లేరని సినీ విశ్లేషకులు సైతం అంటుంటారు. అతని మూవీస్ తెలుగులో కూడా డబ్ అయ్యి ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. అయితే చాలా కాలంగా స్ట్రైట్ తెలుగు మూవీ చేయాలని వెట్రిమారన్ అనుకుంటున్నారు.ఇదిలా ఉంటే వెట్రిమారన్‌ని రీసెంట్‌గా రామ్ చరణ్ మీట్ అయ్యారంట. ఇద్దరు ఓ స్క్రిప్ట్‌పైన డిస్కస్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. వెట్రిమారన్ చెప్పిన స్టోరీ చరణ్‌కి బాగా నచ్చిందనే ప్రచారం నడుస్తోంది.అయితే వీరినుంచి అధికారిక అప్‌డేట్ రాలేదు

వామ్మో.. మీనాక్షి..!

హాలీవుడ్ సినిమాల్లోనే ఇలాంటివి చూడగలం! వామ్మోవ్ మీనాక్షి..! అంతెత్తు నుంచి దూకి ముచ్చెమటలు పట్టించేసింది. గాల్లో మీనాక్షి చౌదరి విన్యాసాలు చూస్తుంటే కళ్లు మిరుమిట్లు గొలిపాయి. దాదాపు 1800 మీ.ల నుంచి 2000 మీటర్ల ఎత్తు నుంచి పారా గ్లైడింగ్ కోసం గాల్లోకి దూకేసిందంటే మీనాక్షి గట్స్ ని మెచ్చుకోకుండా ఉండగలరా ఎవరైనా?! ఇలాంటి సాహసానికి గుండె ధిటవు తప్పనిసరి. మీనాక్షి చౌదరి లాంటి ఒక తెలుగు కథానాయిక ఇలాంటి సాహసం చేసిందంటూ ఆశ్చర్యపోకుండా ఉండలేం. 10 అడుగుల గోడ ఎక్కి దూకాలంటేనే కళ్లు తిరుగుతాయి. అలాంటిది వందల మీటర్ల ఎత్తు నుంచి భయం లేకుండా గాల్లోకి జంప్ చేయడం అంటే ఆషామాషీనా! కానీ ఇలాంటి అసాధారణమైన ఫీట్ తో ఆశ్చర్యపరిచింది మీనాక్షి. గుంటూరు కారంలో మహేష్ సరసన తనవైన నటవిన్యాసాలతో అలరించిన ఈ బ్యూటీ ఇప్పుడు దళపతి విజయ్ సరసన ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్‌లో నటిస్తోంది. వెంకట్ ప్రభు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం మీనాక్షి కేరళలో హాలిడేని ఎంజాయ్ చేస్తోంది. ఇంతకుముందు ముయే థాయ్ విద్యల్ని ప్రదర్శించిన మీనాక్షి ఇప్పుడు పారాగ్లైడింగ్‌లో తన గట్స్‌ని చూపించింది. దేవుడి స్వంత దేశంలో ఈ సాహసానికి సంబంధించిన అద్భుతమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా అవి గగుర్పాటుకు గురి చేసాయి. పారాగ్లైడింగ్ చేస్తున్న ఫోటోని షేర్ చేసిన ఈ బ్యూటీ ఇలా రాసారు. మొదటిసారి పారాగ్లైడింగ్ చేశాను... ఇష్టపడ్డాను! అని రాసారు.

సర్వ రోగాలకు దివ్యౌషధం యోగా

- జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్

అమరావతి,మే 26 (ఆంధ్రపత్రిక): మానవ శరీరంలో సర్వ శక్తులను ఏకం చేసి ఏకాగ్రత సాధన యోగా సర్వ రోగాలకు దివ్యౌషధం వంటిదని ప్రతి ఒక్కరూ దైనందిక జీవితంలో కొంత సమయం యోగా కు కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ అన్నారు. అమరావతి యోగా మరియు యోరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన వేసవి ఉచిత యోగా తరగతుల ముగింపు కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాచీన పూరతన కాలం నుండే యోగా ఆసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఆరోగ్యకర జీవితానికి శరీరం మనస్సుల మధ్య సమతౌల్యానికి యోగా ఎంతోదోహదపడుతుందన్నారు. ప్రపంచ మానవాలికి గొప్ప వరం యోగా అని మారుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురై ఆనారోగ్యం భారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా చిన్నారులు ఉదయం సాయంత్రం టివి సెల్ ఫోన్లు చూస్తూ సమయాన్ని వృధా కోవడం తోపాటు అలసత్వానికి గురవుతున్నారన్నారు .తల్లి దండ్రులు పిల్లలకు యోగాసనాలు వైపు మక్కువ చూపేలా ప్రోత్స హించాలన్నారు .ఆరోగ్య సమస్యల పరిష్కరానికి సహజసిద్ధమైన సులభ మార్గం యోగా అన్నారు. ప్రజలలో మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాకు ప్రాచుర్యం కల్పించి ప్రతి ఒక్కరు యోగా ఆసనాలను అవలంభించడం ద్వారా మానసిక వత్తిడిని తగ్గించు కోవడం ద్వారా హైపర్ టెన్షన్, థైరాయిడ్, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడకుండా నిత్యయవ్వనవంతులుగా జీవిచాలనారు. యోగా సాధన దినచర్యగా మారిన నాడు ఔషధాల వినియోగం ఘననీయంగా తగ్గించగలుగుతామన్నారు. సర్వ రోగాలకు ఖర్చు లేని సరైన చికిత్స యోగాసనాలు మాత్రమేనని జాయింట్ కలెక్టర్ అన్నారు. అమరావతి యోగా మరియు యోరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ 2017 నుండి తమ అసోసియేషన్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి ఏటా 2 వేల మందికిపైగా ఉచితంగా యోగా శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అందించిన వారికి ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందించడం జరుగుతుందన్నారు. కార్యదర్శి పి.వి.రమణ మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం యోగాసనాలను ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఉచిత యోగ శిక్షణ తరగతులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగా గురువు అంకాల సత్య నారాయణ మాట్లాడుతు ఉచిత వేసవి యోగా శిక్షణా శిబిరం లోయోగా ఆసనములు సూర్య నమస్కారాలు ప్రాణాయామం వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నామన్నారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు, సిహెచ్ అరుణ్ కుమార్ ఎం,డి, ఇక్బాల్, కోశాధికారి లావణ్య కుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ కె.గాంధీ బాబు, కొనకల్ల రెడ్డమ్మ, పిల్లి ప్రశాంత్ కుమార్, సభ్యులు, యోగా సాధకులు, ఏరోబిక్ డాన్స్ కొరియోగ్రాఫర్, జార్జి పి.శాలెం రాజు, పి.మౌనిక, పి.శృతి, చేసిన యోగా డాన్స్ అతిధులను ఆకట్టుకుంది.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com